బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం, 08 నవంబర్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

మార్కెట్ అభివృద్ధికి చర్యలు



వివరాలు 2లో..

ఓఆర్ఆర్ సమీపంలో పరిశ్రమలకు భూములు ఇవ్వాలిమ



వివరాలు 2లో..

ప్రజల కష్టాలు తొలగాలి..

తెలంగాణ మళ్లీ ప్రగతి పథంలో సాగాలి: కేసీఆర్



హైదరాబాద్, నవంబర్ 07: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ అజ్ఞానపు చీకట్లను తొలగించి, జ్ఞాన కాంతులను ఆహ్వానించాలనే సందేశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజల కష్టాలు తొలగి, సర్వ సంపదలు చేకూరాలని, తెలంగాణ రాష్ట్రం తిరిగి ప్రగతి పథంలో పయనించాలని లక్ష్మీ దేవిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. బాణాసంచా కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కుటుంబ సభ్యులందరూ ఆనందోత్సాహాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని కేసీఆర్ సూచించారు.

బహిరంగ దోపిడీ..

- కాంగ్రెస్ దోపిడీకి రాహులే కొత్త పదం చెప్పాలె
- కంచే.. చేను మేస్తున్నట్టున్నది..
- ప్రభుత్వం తీరు
- కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల
- ఐదు రెట్లు పెరిగిన ప్రాజెక్టు వ్యయం
- టెండర్లలోనూ పాంగులేటి కంపెనీకే ప్రయోజనం
- 1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు పెంపు
- చుక నీరివ్వకముందే ఐదు రెట్లకు పెరిగిన వ్యయం
- బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు



హైదరాబాద్, నవంబర్ 07: రాష్ట్రంలో కంచే.. చేను మేసిన చందంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల సంపదకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వం.. సొంతవారికి దోచిపెడుతున్నదని నిప్పులు చెరిగారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్ల లోనూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని తెలిపారు. 'ఓడినా పైచేయి నాదే' అన్నట్టుగా సర్కార్ వ్యవహారం ఉన్నదని విమర్శించారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం టెండర్లు పిలిస్తే, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటికి చెందిన సొంత కంపెనీ కూడా టెండర్లలో పాల్గొన్నదని ఆరోపించారు. మిగతా కంపెనీలన్నీ కేవలం కాగితాలపైనే ఉన్న నామమాత్రపు సంస్థలని, చివరికి ఒక కంపెనీ మాత్రమే పోటీలో మిగిలి విజయం సాధించేలా వ్యవహారం నడిచిందని శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రాజెక్టు అంచనా వ్యయం భారీగా పెరగడంపై కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.6,825 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. అంటే దాదాపు ఐదు రెట్ల వ్యయం పెరిగిందని, ప్రజాధనాన్ని ఈ స్థాయిలో ఖర్చు చేస్తున్నా ఇప్పటివరకు

వివరాలు 3లో..



అజ్ఞానమనే చీకటిని జ్ఞానమనే వెలుగుతో పారద్రోలుదాం... అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, చీకటిపై వెలుగు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ... దీపావళి శుభాకాంక్షలు!

- బలగం టీవీ

కొండల్‌రెడ్డికి మెమరీ లాస్..



- అందుకే ఐటీ కట్టలేదా?
- రేవంత్‌రెడ్డి సోదరుడి ఆస్తులపై మన్నె క్రిశాంక్ సంచలన ఆరోపణలు
- రూ.2.89 కోట్ల బ్యాంకు రుణం చెల్లించలేదంటూ వ్యాఖ్యలు
- ఐటీ కేసులో మెమరీ లాస్ కారణంగా వివరణ ఇచ్చారని వెల్లడి
- రూ.200 కోట్ల భూమి కేటాయింపుపై ప్రశ్నల వర్షం

వివరాలు 2లో..

ప్రభుత్వ ధాన్యం మాయం..

- రూ.12 కోట్ల సీఎంఆర్ బియ్యం గల్లంతు!
- 3,919.686 మెట్రిక్ టన్నుల బియ్యం అప్పగించలేదని ఆరోపణ
- మహదేవ్ రైస్ ఇండస్ట్రీస్‌లో సివిల్ సప్లయ్ అధికారుల తనిఖీలు
- మిల్లు యజమానులు నాగయ్య, శివ సంకీర్త్‌పై కేసు నమోదు
- ఎస్ఐ బాలు నాయక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దర్యాప్తు

వివరాలు 2లో..

ఇరాన్‌పై వైట్‌హౌస్‌లో 'యుద్ధం'

- ట్రంప్ అడ్వైజర్లు, మంత్రుల మధ్య విభేదాలు
- యుద్ధం చేద్దామంటున్న రక్షణ మంత్రి హెగ్సెత్
- శాంతి చర్చలకే ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మొగ్గు
- మరిన్ని ఆంక్షల కోసం ఆర్థికమంత్రి బెస్సెంట్ పట్టు



వాషింగ్టన్, నవంబరు 7: మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి, అధ్యక్షుడు ట్రంప్‌కు పరాభవం ఎదురవడం, అందుకు ఇరాన్‌పై యుద్ధం కూడా కారణమన్న అంచనాలతో.. వైట్‌హౌస్‌లో పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఇరాన్‌పై యుద్ధం కొనసాగించాలా? ముగించాలా? కొనసాగిస్తే ఏం చేయాలి? నిలిపివేయాలనుకుంటే ఎలా చేద్దాం? అన్న అంశాలపై ట్రంప్ సన్నిహితులు, సలహాదారుల్లోనే తీవ్రస్థాయిలో విభేదాలు నెలకొన్నాయి. పశ్చిమాసియాలోని అమెరికా మిత్రదేశాల నుంచి వివిధ రకాల సూచనలు, ఒత్తిళ్లు వస్తున్నాయి. దీనితో ఇరాన్ అంశంపై వైట్‌హౌజ్‌లో యుద్ధం కొనసాగుతున్న తరహా పరిస్థితి ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాలోని కీలక అధికార వర్గాలు ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక

వివరాలు 3లో..

ఎత్తిపోతల టెండర్లలో పాంగులేటి కంపెనీకి లబ్ధి?

- మంత్రి కంపెనీకి అనుకూలంగా టెండర్ల ప్రక్రియ మార్చారన్న కేటీఆర్
- రూ.1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు పెరిగిన ప్రాజెక్టు వ్యయం
- రైతులకు నీరందకముందే ఐదు రెట్లు పెరిగిన అంచనా వ్యయం
- టెండర్లలో పారదర్శకతపై బీఆర్ఎస్ ప్రశ్నలు

వివరాలు 2లో..

ప్రజల్లోకి వెళ్లి సమస్యలు నేరుగా తెలుసుకుంటా



- ఎల్‌నినో కరువును కలిసికట్టుగా ఎదుర్కొందాం
- యాసంగిలో రైతులు ఆరుతడి పంటలే వేయాలి
- కాళేశ్వరం నుంచి చుక్కనీరు ఇవ్వలేని దుస్థితి
- కేసీఆర్ కుటుంబం కమీషన్ల కక్కుర్తే కారణం
- రూ.10 వేల కోట్లతో కొడంగల్‌లో పనులు
- లగచర్ల రైతు మేళాలో రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 07: సంక్రాంతి పండగ తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకోసం ప్రజాబలం అని కొత్త కార్యక్రమాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా జిల్లాల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటామని చెప్పారు. కరువు పరిస్థితులు ఏర్పడితే ప్రతి ఎమ్మెల్యే, మంత్రి, ప్రజాప్రతినిధి ప్రజల మధ్య ఉండాలన్నారు.

వివరాలు 3లో..

కోర్టు ధిక్కరణ కేసులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు షాక్..



- ప్రత్యక్ష హాజరుకు ఆదేశాలు!

బలగం టీవీ, హైదరాబాద్:
కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి కూల్చివేతలు చేపట్టారనే ఆరోపణలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణ కేసులో రంగనాథ్‌తో పాటు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి టీకే శ్రీదేవి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ తదితర అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అంతేకాకుండా, కోర్టు ముందు ప్రత్యక్షంగా హాజరుకావాలని ఆదేశించింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 173 (పార్ట్), 175 (పార్ట్) తదితర సర్వే నంబర్ల పరిధిలోని 36.37 ఎకరాల భూమి ప్రైవేటు వ్యక్తులకు చెందినదని, ఆ భూమిలో కూల్చివేతలు చేపట్టరాదని 2024లో తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, హైకోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా అధికారులు భూమిలో కూల్చివేతలు

వివరాలు 3లో..

భూభారతి కాదు.. భూహారతి!

- 22A నిషేధిత జాబితా పేరుతో భూముల విలువల్లో ఇష్టారాజ్యం..
- రావిర్యాలలో రెవెన్యూ అధికారుల తీరుపై తీవ్ర ఆరోపణలు..
- రూ.91 లక్షలకు రిజిస్ట్రేషన్.. మరుసటి రోజే ఎకరా విలువ రూ.35.29 కోట్లు!
- ప్రశ్నించడంతో గంటల వ్యవధిలోనే మళ్లీ విలువ తగ్గింపు..
- భూములకే హారతి పట్టే వ్యవస్థగా మారకూడదన్నదే ప్రజల ఆవేదన!



బలగం టీవీ, రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం:
భూముల రికార్డుల ప్రక్షాళన, పారదర్శకతే లక్ష్యంగా తీసుకొచ్చిన భూభారతి విధానం కొందరు రెవెన్యూ అధికారుల చేతుల్లో అక్రమాలకు వేదికగా మారుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 22ఏ నిషేధిత భూముల జాబితాను అడ్డం పెట్టుకుని రికార్డుల్లో ఇష్టారాజ్యంగా మార్పులు చేస్తూ, భూముల విలువలను తమకు అనుకూలంగా మార్చుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామంలోని సర్వే నంబర్ 8లో జరిగినట్లు చెబుతున్న వ్యవహారమే ఉదాహరణగా నిలుస్తోంది. రావిర్యాల గ్రామంలోని సర్వే నంబర్ 8లో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న సుమారు 11.33 ఎకరాల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించి, ఒక్కొక్కరి పేరిట 2.31 ఎకరాల చొప్పున రిజిస్ట్రేషన్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సంబంధిత వ్యక్తులకు పట్టాదారు పాస్‌బుక్కులు కూడా జారీ చేసినట్లు సమాచారం. ఇందులో భాగంగా సర్వే నంబర్ 8/5లోని 2.31 ఎకరాల భూమిని ఎకరాకు రూ.91 లక్షల చొప్పున రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తోంది. అయితే రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే అదే భూమిని తిరిగి నిషేధిత జాబితాలో చేర్చడంతోపాటు, భూమి విలువను ఎకరాకు ఏకంగా రూ.35.29 కోట్లుగా నమోదు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై ప్రశ్నలు తలెత్తడంతో మరుసటి రోజు ఎకరా విలువను రూ.1.19 కోట్లకు తగ్గించగా, కొద్దిసేపటికే మళ్లీ రూ.60.90 లక్షలకు మార్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వివరాలు 3లో..

మార్కెట్ అభివృద్ధికి చర్యలు



- రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం
- చైర్‌పర్సన్ చేకోలేకార్ లక్ష్మి

హైదరాబాద్, నవంబర్ 07:

హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధితో పాటు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చేకోలేకార్ లక్ష్మి తెలిపారు. ఆమె అధ్యక్షతన శనివారం సాయంత్రం మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, రైతులకు కల్పించాల్సిన సదుపాయాలపై చర్చించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రయవిక్రయాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. తూకా లు, తక్‌పట్టీలు, సరుకుల విక్రయాలకు సంబంధించిన చెల్లింపుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని లక్ష్మి సూచించారు. రైతులకు న్యాయమైన ధర లభించడంతో పాటు వ్యాపారుల ప్రయోజనాలు కూడా దెబ్బతినకుండా సమన్వయంతో నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, డైరెక్టర్లు దుగ్గ జగదీష్ కుమార్, ప్రత్యూష, మస్రత్ సుల్తానా, బుద్దా సత్యనారాయణ, పొన్నాల రాజేందర్ రెడ్డి, నేలపాటి రామారావు, పాశం అశోక్ గౌడ్, కనకాల శివాజీ, ఎం. కృష్ణ, షకీల్, కిషన్ సింగ్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి చిలక నరసింహారెడ్డి, గ్రేడ్-3 కార్యదర్శి పుష్పలత, సూపరింటెండెంట్ మాధురి పాల్గొన్నారు.

ప్రభుత్వ ధాన్యానికి ఎగనామం..రూ.12 కోట్ల సీఎంఆర్ బియ్యం గల్లంతు

- 3,919 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం స్వాహా?
- అనంతారం ఎక్స్ రోడ్ సమీపంలోని మహదేవ్ రైస్ ఇండస్ట్రీస్‌లో సివిల్ సప్లయ్ అధికారుల తనిఖీలు
- ఇద్దరు యజమానులపై కేసు నమోదు

హైదరాబాద్, నవంబర్ 07:

ప్రభుత్వానికి అందించాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎం ఆర్) బియ్యాన్ని అప్పగించకుండా ప్రభుత్వాన్ని మోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్ మిల్లులో సివిల్ సప్లయ్ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనంతారం ఎక్స్‌రోడ్డు సమీపంలో గల మహదేవ్ రైస్ ఇండస్ట్రీస్ మిల్లులో చోటుచేసుకుంది.సుమారు రూ.12 కోట్ల విలువైన ధాన్యం బకాయిలు? అధికారుల వివరాల ప్రకారం సదరు రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యానికి సంబంధించి ప్రభుత్వానికి సుమారు 3,919.686 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం తిరిగి అప్పగించాల్సి ఉండగా.. దానిని ప్రభుత్వానికి అందించకుండా మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ధాన్యం విలువ సుమారు రూ.12 కోట్ల వరకు ఉంటుందని అంచనా.



ఇద్దరు మిల్లు యజమానులపై కేసు..

ఈ వ్యవహారంపై సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ శ్రీధర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు మిల్లు యజమానులైన సూర్యాపేటకు చెందిన కె.నాగయ్య, కుమారుడు కె.శివ సంకీర్త్ పై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎస్ఐ బాలు నాయక్ ఆధ్వర్యంలో దర్యాప్తు

ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ బాలు నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వానికి సంబంధించిన సీఎంఆర్ బియ్యం అప్పగింతలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ వ్యవహారంపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ధాన్యం లెక్కలు, మిల్లుకు కేటాయించిన ధాన్యం, తిరిగి అప్పగించాల్సిన బియ్యం వివరాలను డీఎస్పీ ఆధ్వర్యంలో పరిశీలించాల్సి ఉంది. ప్రభుత్వానికి చెందాల్సిన కోట్లాది రూపాయల విలువైన ధాన్యం వ్యవహారం వెలుగులోకి రావడంతో ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

మహేశ్వరం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, నవంబర్ 07:

మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని, ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐకమత్యం, సోదరభావం మరింత పెంపొందాలని కోరుకున్నారు. నియోజకవర్గ ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేరాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు.



ఓఆర్ఆర్ సమీపంలో పరిశ్రమలకు భూములు ఇవ్వాలి

- హిల్ట్ కింద దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలి
- మంత్రి శ్రీధర్‌బాబుకు ఎన్ఎన్ఎంఐపిఎస్ఎస్ వినతి

హైదరాబాద్, నవంబర్ 07:

నాచారం పారిశ్రామిక ప్రాంతంలోని పరిశ్రమల భవిష్యత్తు, పారిశ్రామికవేత్తల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఆర్ సమీపంలో సరసమైన ధరలకు ప్రత్యామ్నాయ పారిశ్రామిక భూ ములు కేటాయించాలని నాచారం నోటిఫైడ్ మున్సిపల్ ఇండస్ట్రియల్ ఏరియాస్ సర్వీస్ సొసైటీ (ఎన్ఎన్ ఎంఐఏఎస్ఎస్) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సొసైటీ చైర్మన్ కె. వెంకట్ రామేశ్వర్ రెడ్డి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు.నాచారం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 700 ఎకరాల్లో 540 పరిశ్రమలు ఉన్నాయని, హిల్ట్ విధానంలో భాగంగా పలువురు పారిశ్రామికవేత్తలు భూ వినియోగ మార్పిడి కోసం దరఖాస్తు చేసుకుని నిర్దేశిత రుసుములు చెల్లించారని వినతిపత్రంలో



పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఓఆర్ఆర్ సమీపంలో అనువైన ప్రాంతాన్ని గుర్తించి ప్రత్యామ్నాయ భూములు కేటాయించాలని కోరారు. కొత్త తయారీ పరిశ్రమలకు ఒక విభాగం, రసాయన పరిశ్రమలు, పరిశోధన, అభివృద్ధి కేంద్రాలు, ప్రయోగశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలతో మరో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా హిల్ట్ కింద ఇప్పటికే దరఖాస్తు చేసుకుని రుసుములు చెల్లించిన పారిశ్రామికవేత్తలకు భూముల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి శ్రీధర్‌బాబును విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, పారిశ్రామిక వేత్తల ప్రయోజనాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని కె. వెంకట్ రామేశ్వర్ రెడ్డి కోరారు.

ఎత్తిపోతల టెండర్లలో పాంగులేటి కంపెనీకి లబ్ధి చేకూర్చారా?

రూ.1,450 కోట్ల ప్రాజెక్టు వ్యయం రూ.6,825 కోట్లకు ఎలా పెరిగింది? కేటీఆర్ ప్రశ్న

హైదరాబాద్, నవంబర్ 07:



కోడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన కం పెనీకి అనుచిత లబ్ధి చేకూ ర్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన.. టెండర్ల ప్రక్రియలో మంత్రి పొంగులేటి కంపెనీ పాల్గొనగా, మిగతా కంపెనీలు నామమాత్రపు పోటీదారులుగా ఉన్నాయని విమర్శించారు. 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు అంచనా వ్యయం ప్రస్తుతం రూ.6,825 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. అంటే అంచనా వ్యయం భారీగా పెరిగిందని, రైతులకు చుక్క నీరు అందకముందే ప్రాజెక్టు ఖర్చు ఐదు రెట్లకు పెరగడంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ, టెండర్ల ప్రక్రియను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

బీసీల హక్కులపై రాహుల్ గాంధీ గళం విప్పాలి

- ఓబీసీ కులగణన, రిజర్వేషన్ల పెంపుపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

హైదరాబాద్, నవంబర్ 07:

దేశంలో ఓట్ల చోరీ అంశంపై తరచూ మాట్లాడుతున్న రాహుల్ గాంధీ, దేశంలోని బీసీల హక్కులకు సంబంధించిన ఓబీసీ కులగణనపై కూడా గళం విప్పాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. బీసీలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అన్యాయాలపై పార్లమెంట్‌లో మాట్లాడాలని కోరారు.బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలంటే సమగ్ర ఓబీసీ కులగణన చేపట్టాలని అన్నారు. కులగణనలో ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి, ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ కేటాయించాలని డిమాండ్ చేశారు.అలాగే బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచే అంశంపై కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని స్పష్టం చేయాలని కోరారు. ఓట్ల చోరీ అంశంతో పాటు బీసీల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం కూడా రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో తన గళాన్ని వినిపించాలని జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు. బీసీల హక్కుల సాధనపై అన్ని రాజకీయ పార్టీలు స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు.



దీపావళి వేళ ప్రయాణికులపై టీజీఆర్టీసీ అదనపు భారం..

- పండుగ పేరుతో రూ.170 వడ్డింపు!
- పండుగ వేళ ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుతున్న తెలంగాణ ఆర్టీసీ

బలగం టీవీ, హైదరాబాద్:

దీపావళి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) అధిక ఛార్జీలు వసూలు చేస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్‌లోని జేబీఎస్ (జీడీమా) నుంచి కరీంనగర్‌కు వెళ్లే గరుడ బస్సు సాధారణ టికెట్ ఛార్జీ రూ.410 కాగా, ప్రస్తుతం రూ.580 వసూలు చేయడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఎలాంటి ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేయకుండానే సాధారణ బస్సులకు అదనంగా రూ.170 వసూలు చేయడం ఎంతవరకు సమంజ సమని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.పండుగ పూట ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని ఆర్టీసీ సంస్థ అదనపు ఛార్జీల పేరుతో ప్రజలపై ఆర్థిక భారం



మోపుతోందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు ఈ అదనపు ఛార్జీలు మరింత భారంగా మారుతున్నాయి.ప్రత్యేక బస్సులు నడపకపోయినా, సాధారణ సర్వీసుల్లోనే అధిక ఛార్జీలు వసూలు చేయడంపై టీజీఆర్టీసీ యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

కొండల్‌రెడ్డికి మెమరీ లాస్ ఉందట

అందుకే ఐటీ కట్టలేదా?

మన్నె క్రిశాంక్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, నవంబర్ 07:



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆస్తులపై బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ పలు ప్రశ్నలు సంధించారు. రేవంత్‌రెడ్డి సోదరుడు అనుముల కొండల్‌రెడ్డి ఆస్తులు, బ్యాంకు రుణాలు, ఆదాయపు పన్ను వ్యవహారాలపై ఆయన ఆరోపణలు చేశారు.2023లో బిజినెస్ స్టాండర్డ్ పత్రికలో ప్రచురితమైన వివరాలను ప్రస్తావిస్తూ.. కొండల్‌రెడ్డి రూ.2.89 కోట్ల రుణం తీసుకుని తిరిగి చెల్లించలేదని, ఈ మేరకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు బహిరంగ నోటీసు ఇచ్చిందని క్రిశాంక్ పేర్కొన్నారు. గచ్చిబౌలి, శేరిలింగంపల్లి ప్రాంతాల్లోని 300 గజాల స్థలాన్ని తనఖా పెట్టి ఈ రుణం తీసుకున్నట్లు తెలిపారు.అలాగే, 2025 నవంబర్ 26న వెలువడినట్లు పేర్కొన్న ఆదాయపు పన్ను శాఖకు సంబంధించిన కోర్టు ఉత్తర్వులను ప్రస్తావించారు. కొండల్‌రెడ్డి ఆదాయపు పన్ను చెల్లింపుల విషయంలో మెమరీ లాస్ కారణంగా ఆలస్యం జరిగిందని కోర్టులో వివరణ ఇచ్చినట్లు క్రిశాంక్ ఆరోపించారు.మెడికవర్ ఆసుపత్రిలో నిరంతరం చికిత్స పొందుతున్నట్లు కోర్టుకు తెలిపారని పేర్కొంటూ, అలాంటి పరిస్థితుల్లో ఉన్న వ్యక్తికి టెసెరాక్ట్ సంస్థ పేరుతో రూ.200 కోట్ల విలువైన భూమిని ఎలా కేటాయించారని ప్రశ్నించారు.

టీపీఎస్ కోసం సర్కారీ స్కూళ్ల మూత..!

- విద్యాశాఖ ఆదేశాలపై సర్వత్రా ఆందోళన
- సమీపంలోని పాఠశాలల విలీనం
- ఒకే గొడుగు కిందికి నాలుగైదు స్కూళ్లు
- వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు
- నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఒకేచోట
- విద్యాశాఖ ఆదేశాలపై సర్వత్రా ఆందోళన

హైదరాబాద్, నవంబర్ 07: తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ (టీపీఎస్) విషయంలో ఊహించిన ఉపద్రవమే ముంచు కొచ్చింది. రాష్ట్రంలోని 26 వేల స్కూళ్లను 4 వేలకు కుదిస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి మాటలు నిజమవుతున్నాయి. తెలంగాణ విద్యాకమిషన్ సిఫార్సులు అమలవుతున్నాయి. సర్కార్ బడులను నిర్వీర్యం చేసేందుకు విద్యాశాఖ వేగంగా పావులు కదుపుతున్నది. ఉన్న స్కూళ్లను మూసి వేసేందుకు సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 134 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను (క్యూర్ ఏరియాలోవి కలిపి) ప్రభుత్వం మంజూరు చేసింది. మరో నాలుగింటికి సంబంధించిన అనుమతులు రావాల్సి ఉన్నది. 2027-28 విద్యాసంవత్సరంలో వీటిని ప్రారంభించాలని పాఠశాల విద్యాశాఖ స్పష్టంచేసింది.అంతేకాదు.. టీపీఎస్‌లకు సమీపంలోని ఇతర స్కూళ్లను విలీనం చేయాలని ఆదేశించింది. మండల పరిషత్, జిల్లా పరిషత్ స్కూళ్లు, మాడల్ స్కూళ్లు, కేజీబీవీలు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, జూనియర్ కాలేజీలను ఒకే గొడుగు కిందికి తీసుకు రావాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ స్పష్టంచేశారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకే ప్రాంగణంలో విద్యనందించేం దుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. విలీనం ఉండబోదని గతంలో చెప్పినా, తాజాగా ఉత్తర్వులతో స్కూళ్ల మూసివేత కోసమే ప్రభుత్వం టీపీఎస్‌లను తెరపైకి తెచ్చిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



దారి దోపిడీకి పాల్పడిన పోలీసులు

కానిస్టేబుల్, హోంగార్డుపై కేసు నమోదు

హైదరాబాద్, నవంబర్ 07: ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే దారి దోపిడీకి పాల్పడిన ఘటన భాగ్యనగరంలో కలకలం రేపుతోంది. ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తిని బెదిరించిన కానిస్టేబుల్, హోంగార్డు అతని నుంచి నగదు దోచుకున్నట్లు తెలుస్తోంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదైన విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ పరారవగా.. హోంగార్డును అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 4న షేక్‌పేట వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తిని తనిఖీల పేరుతో కానిస్టేబుల్ మల్సూర్, హోంగార్డు ఆపారు. వారు ద్విచక్రవాహనాన్ని, అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ



చేశారు. బ్యాగులో నగదు కనిపించడంతో ఇద్దరూ బెదిరింపులకు దిగారు. రూ.70 వేలు ఇవ్వాలని, లేదంటే డబ్బులన్నీ సీజ్ చేస్తామని హెచ్చరించారు. అవి తాను కష్టపడి సంపాదించిన నగదని, అవసరం నిమిత్తం తీసుకెళ్తున్నానని బాధితుడు వివరించాడు. అయినప్పటికీ అతని మాటలను లెక్కచేయని కానిస్టేబుల్, హోంగార్డు చివరకు అతని నుంచి రూ.50 వేలు లాక్కెళ్లారు.ఈ ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. తనను బెదిరించి నగదు లాక్కున్నారంటూ ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా కానిస్టేబుల్ మల్సూర్‌తో పాటు హోంగార్డుపై చోరీ కేసు నమోదు చేశారు. కాగా, కేసు నమోదైన విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ మల్సూర్ పరారైనట్లు తెలుస్తోంది. హోంగార్డును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారి స్తున్నారు. పోలీసులే దోపిడీకి పాల్పడ్డారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల దర్యాప్తులో మరిన్ని వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

సంపాదకీయం

బహిరంగ దోపిడీ..

ప్రాజెక్టు ద్వారా చుక నీరు కూడా కాంగ్రెస్ సర్కార్ అందించలేదని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో అంచనా వ్యయాన్ని భారీగా పెంచుతూ, టెండర్ల ప్రక్రియను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని మండిపడ్డారు. ఓవైపు తెలంగాణలో ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్ల వద్ద క్యూలో నిలబడాల్సిన దుస్థితి నెలకొంటే, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. టెండర్ల వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించి ఇలాంటి దోపిడీకి సరిపోయే కొత్త పదాన్ని సూచించాలని కేటీఆర్ ఎద్దేవా చేశారు. క్రోనీ క్యాపిటలిజం, క్లెప్టోక్రసీ వంటి పదాలు కూడా తెలంగాణలో జరుగుతున్న ఈ దోపిడీని వివరించడానికి సరిపోవడం లేదని విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో తమకు అనుకూలమైన కంపెనీలకే ప్రయోజనం చేకూర్చే కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

ప్రజల్లోకి వెళ్లి సమస్యలు నేరుగా తెలుసుకుంటా

ముఖ్యమంత్రిగా తాను కూడా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం లగచర్ల-హకీంపేట హబ్‌లో మూడు రోజుల పాటు కొనసాగనున్న మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ, అందరం కలిసికట్టుగా ఎల్‌నినోను ఎదుర్కొందామని పిలుపుని చ్చారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీళ్లు తాగునీటి అవసరాలకే సరి పోతాయని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత మండిపోతాయని, నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.రైతులు ఆరుతడి పంటలు వేయాలని, వేరే పంటలు వేస్తే పెట్టుబడులు కూడా చేతికందే పరిస్థితి లేదని చెప్పారు. అధిక దిగుబడినిచ్చే పంటలను ఎంచుకుని ఆధునిక సాగు పద్ధతులు పాటించాలన్నారు. తాండూరు కందిపప్పుకు ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చిందని, తాండూరు, కొడంగల్, పరిగి ప్రాంతాల జొన్నలు, సజ్జలు, కందులు, జొన్న రొట్టెలకు ప్రత్యేకత ఉందని, రైతులు అనుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. ఎల్‌నినోపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొంటే ఒక్క తెలంగాణలోనే వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. "బావబామ్మర్దులు ఊర్ల మీద పడి అబద్ధాలు, అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. వారి మాటలు నమ్మితే మట్టిపోసి అంబలి కాచుకున్నట్లే" అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పాలనలో కమీషన్లకు కక్కుర్తి పడడం వల్లే కరువు సమయంలో కాళేశ్వరం నుంచి చుక్కనీరు ఇవ్వలేని దుర్భర పరిస్థితి ఏర్పడిందని సీఎం ఆరోపించారు.కేంద్రం జాతీయ ప్రాజెక్టు హోదా ఇస్తామన్నా లెక్కచేయకుండా కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్లను పక్కనబెట్టి, పేరు, ప్రాంతం, అంచనాలు మార్చి కాళేశ్వరం కట్టారన్నారు. "కాళేశ్వరం కట్టింది వాళ్లే.. కూలింది వాళ్ల హయాంలోనే" అన్నారు. మేడిగడ్డ వద్ద ఒక్క ఎకరా ఆయకట్టు కూడా లేదని, అన్నారం, సుందిళ్ల వద్దా లేదని, మరి ఈ బ్యారేజీలు గాడిదలు కాయడానికి కట్టారా అని ప్రశ్నించారు. మూడు బ్యారేజీల్లో గేట్లు దించి, మూడు పంప్‌హౌస్‌లు ఏకకాలంలో పనిచేస్తేనే శ్రీపాద ఎల్లంపల్లి నిండుతుందని, మేడిగడ్డలో 16 టీఎంసీలు ఉంటేనే కన్నెపల్లి నుంచి ఎత్తిపోయగలమని వివరించారు. మేడిగడ్డ వద్ద ఎత్తిపోయక పోవడం వల్లే నీళ్లు ఏపీకి పోతున్నాయన్న బీఆర్ఎస్ ఆరోపణలు అబద్ధమని, ఆ పార్టీ నేతలకు కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. ఆనాడు 'కాళేశ్వర్‌రావు'గా పొగిడించుకున్న హరీశ్‌రావు ఇప్పుడు మేడిగడ్డ పేరెత్తితే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన తుపాకులగూడెం-దేవాదుల, జలయజ్ఞంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మొదలుపెట్టిన రాజీవ్‌సాగర్ (ఇప్పటి సీతారామ) ప్రాజెక్టులే ఇప్పుడు లక్షల ఎకరాలకు నీరిస్తూ ఖమ్మం జిల్లా రైతులను ఆదుకుంటున్నాయని చెప్పారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణకు ఆదేశిస్తే, సీబీఐ విచారణ జాప్యం కోసం ఢిల్లీలో మోదీ ముందు మోకరిల్లింది మీరు కాదా అని బీఆర్ ను నిలదీశారు. పదేళ్లలో రాష్ట్ర బడ్జెట్ రూ. 20 లక్షల కోట్లకు పైగా ఉన్నా పాలమూరులో ఒక్క సాగునీటి ప్రాజెక్టూ పూర్తి చేయలేదని, ఎస్ఎల్‌బీసీ, డిండి, అచ్చంపేట ఎత్తిపోతలు పూర్తిచేసి ఉంటే నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని అన్నారు.

ఇరాన్‌పై వైట్‌హౌస్‌లో 'యుద్ధం'

ఈ అంశంపై కథనం ప్రచురించింది. అందులోని వివరాల మేరకు.. ఇరాన్‌పై యుద్ధం విషయంలో తొలి నుంచీ విముఖంగా ఉన్న ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.. ఇప్పుడు కూడా వీలైనంత త్వరగా యుద్ధాన్ని ముగించి, చర్చలతో పరిష్కార మార్గం అన్వేషించాలని ట్రంప్‌పై ఒత్తిడి చేస్తున్నారు. నిజానికి మధ్యంతర ఎన్నికల ఫలితాలు వెలువడగానే.. యుద్ధం కొనసాగించడం వల్ల ఏమైనా ప్రయోజనం ఉందా? అని సామాజిక మాధ్యమాల్లో ప్రశ్నించడం గమనార్హంట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ కూడా దౌత్యపరమైన పరిష్కారానికే మొగ్గుచూపుతున్నారు. మరోవైపు రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, పశ్చిమాసియాలో అమెరికా బలగాలను పర్యవేక్షించే యూఎస్ సెంట్రల్ కమాండ్ చీఫ్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ మాత్రం.. వెంటనే ఇరాన్‌పై భారీస్థాయిలో దాడులు ప్రారంభించాలని భావిస్తున్నారు. మరోవైపు, అమెరికా విదేశాంగమంత్రి రూబియో, ఆర్థిక మంత్రి బెసెంట్ మాత్రం.. ఇరాన్‌పై మరింత తీవ్రస్థాయిలో ఆంక్షలు విధించాలంటున్నారు. కాగా, ఇరాన్ అణుకార్యక్రమానికి సంబంధించి ఏ సమాచారం ఇచ్చినా వారికి రూ.188 కోట్లు (20 మిలియన్ డాలర్లు) నజరానాగా ఇస్తామని అమెరికా ప్రకటించింది.

కోర్టు ధిక్కరణ కేసులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కుహైకోర్టు షాక్..

చేపట్టారని, అనంతరం ప్రభుత్వ భూమిని కాపాడినట్లు హైడ్రా తప్పుడు ప్రచారం చేసుకుంటోందని బాధితుడు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, గతంలో ఇచ్చిన ఉత్తర్వుల ఉల్లంఘనపై తీవ్రంగా స్పందించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు మీపై కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఈ మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సహా ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేస్తూ, స్వయంగా కోర్టుకు హాజరుకావాలని స్పష్టం చేసింది.

భూభారతి కాదు.. భూహారతి!



ఒకే భూమికి ఇంత తక్కువ వ్యవధిలో పలుమార్లు విలువలు ఎలా మారాయి? ఈ మార్పులకు ప్రాతిపదిక ఏమిటి? ఎవరి ఆదేశాలతో ఈ ప్రక్రియ చేపట్టారు? అన్న ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి.మరోవైపు, ఈ భూములకు సంబంధించి కోర్టు కేసులు కొనసాగుతున్నప్పటికీ, జిల్లా కలెక్టర్ అనుమతులు లేకుండా రెవెన్యూ అధికారులు భూభారతి రికార్డుల్లో మార్పులు ఎలా చేశారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ స్థాయిలో అధికారిక రికార్డుల్లో మార్పులు జరగడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా? అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల ప్రమేయం ఏమైనా ఉందా? అనే అనుమానాలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాల్సి ఉంది.ఇదిలా ఉండగా, సర్వే నంబర్ 8/ఏలో తనకు వారసత్వంగా సంక్రమించిన 6 ఎకరాల 4 గుంటల భూమిని తనకు కనీస సమాచారం లేకుండానే ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేశారని చింతల మురళీధర్ రెడ్డి అనే బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. తనకు చెందిన భూమి రికార్డుల్లో ఇతరుల పేర్లు ఎలా నమోదయ్యాయి? తనకు తెలియకుండా రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి? అనే అంశాలపై ఆయన న్యాయం కోరుతున్నారు.ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన రెవెన్యూ అధికారులు ఎవరు? 22ఏ జాబితా నుంచి భూమిని తొలగించేందుకు అనుమతులు ఇచ్చిందెవరు? కోర్టు వివాదాలు ఉన్న భూమిలో రికార్డుల మార్పులకు సహకరించిందెవరు? ఈ వ్యవహారాన్ని తెరవెనుక నుంచి నడిపించిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరనే అంశంపై స్థానికంగా చర్చ జోరందుకుంది. భూభారతి రికార్డుల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న మార్పులపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని, సంబంధిత ఫైళ్లు, ఆన్‌లైన్ లాగ్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనే టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

- సర్కారు వివక్ష పై సమరానికి సిద్ధం కావాలి
- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



హైదరాబాద్, నవంబర్ 07: రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ లోని సూరారంలో గల బాబు జగ్జీవన్ రామ్-అంబేద్కర్ భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాల్గవ మహాసభ విజయ వంతంగా జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మామిడి సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, ఏ ఒక్క పత్రికకు అనుకూలం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల కోసమే పుట్టిన టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షం ఉండదని జర్నలిస్టుల పక్షాన సమస్యలపై పోరాడుతుందని అన్నారు. జర్నలిస్టుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, జర్నలిస్టుల ఇళ్ళస్థలాలు, అక్రెడిటేషన్, హెల్త్ కార్డులు తదితర సంక్షేమ పథకాల సాధనకు పోరా టం చేస్తామని, ఈ పోరాటాలకు జర్నలిస్టులు ఐక్యంగా సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరే షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ ,రాష్ట్రంలోని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. గతంలో సంఘంలో కీలక పదవులు అనుభ వించిన కొందరు వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘ ప్రతిష్ఠను దెబ్బతీశారని, ప్రస్తుతం టిడబ్ల్యూ జేఎఫ్‌ను మళ్లీ బలోపేతం చేసి జర్నలిస్టుల విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ అధ్యక్ష తన జరిగిన ఈ మహాసభలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా అంగూరు గోవిందరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శివ, ఉపాధ్యక్షులుగా డప్పు రామస్వామి, మంజులా రెడ్డి, దివాకర్, వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మచారి, కోశాధికారిగా కొండా సంజీవ కు మార్, సంయుక్త కార్యదర్శిగా శ్రీశైలం, ప్రచార కార్య దర్శిగా మధు, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి, సుస్మిత, సాయి రాజ్, ఆనంద్, కుమార్ గౌడ్, శ్యాం ముదిరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ గా ప్రవీణ్ రాజ్, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా తేజోమూర్తి, జిల్లా కమి టీ ప్రచార కార్యదర్శిగా వీరేష్ ముదిరాజ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ గా దుర్గారావు, జిల్లా ఎల క్ట్రానిక్ మీడియా కోశాధికారిగా శ్యామల వెంకటేష్ తది తరులు నియమితులయ్యారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజే ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధా న కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ నూతన కమిటీని శాలువా లతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్

జాతీయ కౌన్సిల్ సభ్యులు

కుంచం శ్రీనివాస్, జగదీష్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, మేడ్చల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,జిల్లా ఉపా ధ్యక్షులు కావాలి మోహన్, కూకట్పల్లి నియోజకవర్గం అధ్య క్షులు యాకయ్య, సీనియర్ జర్నలిస్టు శివ పార్వతి,స్వప్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో ఖైదీల్లో మార్పునకు చర్యలు



- విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణా

హైదరాబాద్, నవంబర్ 07: అజ్ఞానమనే చీకటిని విద్య తొలగించి మానవ జీవితాల్లో జ్ఞానం, ఆత్మ విశ్వాసం వెలిగిస్తుందని తెలంగాణ ప్రభుత్వ విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితా రాణా పేర్కొన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సహకారంతో ఖైదీల కోసం ఓపెన్ స్కూలింగ్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభిం చారు.ఆమె మాట్లాడుతూ మానవ జీవితంలో విద్య యొక్క ప్రాముఖ్యతను, శక్తిని వివరించారు. విద్య అనేది కేవలం జ్ఞానాన్ని, విద్యార్హతలను మాత్రమే కాకుండా ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం జీవితంలోని సవాళ్లను ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తుందని తెలిపారు. ఖైదీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ చదువును కొనసాగిస్తూ ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఖైదీలకు విద్యను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో జైళ్ల లో ప్రత్యేక టాస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, తద్వారా వారికి అవసరమైన విద్యా సహాయం , బోధనా సదుపాయాలు కల్పిస్తామని ప్రకటించారు. ఖైదీలు విద్యను అభ్యసించేందుకు ప్రోత్సాహకంగా ప్రతి ఖైదీకి కోర్సు ఫీజులో రూ.1,250 రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టూసా) సమాచార బ్రోచర్లను అధికారికంగా విడుదల చేశా రు.తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ శ్రీ కె.లింగయ్య , అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను కేసులతో ఆపలేరు




- బీఆర్ఎస్ నాయకులు

హైదరాబాద్, నవంబర్ 07: ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ప్రశ్నిస్తూ నిరసన తెలిపిన నాయకులపై పోలీసులు కేసు లు నమోదు చేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.ప్రజా ఉద్యమాలను కేసులతో ఆపలేరని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు కోరం శివరాజ్‌రెడ్డి, సీనియర్ నాయకుడు తరుణ్ పేర్కొన్నారు.ఎన్నికలకు ముందు వంద రోజు ల్లోనే 420 హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రకటిం చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడుస్తున్నా నెరవేర్చలేదని ఆరోపించారు. గత సెప్టెంబర్ 7న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఊట్కూర్ మండల కేంద్రంలోని చెక్‌పోస్టు ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు బైఠాయించి నిరసన చేపట్టగా మక్తల్ సీఐ రామ్‌లాల్ 11 మంది బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు హాజరై స్టేషన్ బెయిల్ పొందారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యా ణలక్ష్మి, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు వంటి పథకాలతో వివిధ వర్గా ల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిందన్నారు. సాగునీటి ప్రాజె క్టులు, చెరువుల పునరుద్ధరణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తుచేశారు.కేసీఆర్ నాయకత్వంపై ప్రజల్లో ఉన్న ఆదరణ, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి లభిస్తున్న ప్రజాస్పందనను చూసి ఓర్వలేకే మంత్రి ప్రోద్బలంతో పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. అక్రమ కేసులకు, బెదిరింపులకు భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతనపల్లి అభిలాష్ రెడ్డి, ఉబేదుర్ రహమాన్, షేక్ షమీ, రామలింగం గౌడ్, హనుమంతు, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రిమ్స్‌లో వెంటిలేటర్ల చోరీ..

- దొంగల ముఠా అరెస్ట్!



హైదరాబాద్, నవంబర్ 07: ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో నాలుగు వెంటిలేటర్లను చోరీ చేసిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మహారాష్ట్రలోని చంద్రపూర్‌కు చెందిన సజ్జన్, అభిజిత్ అనే ఇద్దరు వ్యక్తులు టెక్నీషియన్లమంటూ రిమ్స్‌లోకి ప్రవేశించి వెంటిలేటర్లను అపహరించినట్లు తెలిపారు.గత నెల 30న రిమ్స్ ఆస్పత్రిలోని రెండో అంతస్తులో ఉన్న ఆర్ఐసీయూ, చెస్ట్ వార్డుల నుంచి ఒక్కో వెంటిలే టర్, టీబీ వార్డు నుంచి మరో రెండు వెంటిలేటర్లు చోరీకి గురయ్యాయి. మొత్తం నాలుగు పరికరాలు మాయమైనట్లు ఆస్పత్రి అధికారులు గుర్తించారు. ఇద్దరు వ్యక్తులు వెంటిలేటర్లను సంచుల్లో పెట్టుకుని తీసుకెళ్తున్న దృశ్యాలు ఆస్పత్రిలోని సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. దీంతో రిమ్స్ డైరెక్టర్ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను పట్టుకున్నారు. హైదరాబాద్ వ్యాపారికి విక్రయం..వెంటిలేటర్లను చోరీ చేసిన సజ్జన్, అభిజిత్ వాటిని హైదరాబాద్‌కు చెందిన కొండారెడ్డి అనే వైద్య పరికరాల వ్యాపారికి విక్రయించినట్లు ఎస్పీ వెల్లడించారు. చోరీ చేసిన పరికరాలను కొండారెడ్డి చంద్రపూర్‌లో కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా ఆదిలాబాద్ పోలీసులు గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. నిం దితుల నుంచి నాలుగు వెంటిలేటర్లతో పాటు కారు, రూ.లక్ష నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

ఆంధ్రాకు నీళ్లు దోచిపెట్టిన రేవంత్ రెడ్డి

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 07: రాష్ట్రంలోని రైతాంగానికి సకాలంలో నీళ్లందించకుండా పంట లను ఎండబెట్టి ఆంధ్రా కు నీళ్లం దించిన పాపాత్ముడు సీఎం రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపిం చారు. గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామం పాటిగడ్డ తండాలో కాంగ్రెస్ వార్డు సభ్యుడు రాములు నాయక్ ఎండిన వరిపంటలను ఆయన పరిశీలించి రైతును ఓదార్చారు.ఈ సందర్భంగా రైతుకు వ్యక్తిగతంగా రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆయన మాట్లాడుతూ అడగకున్న అనేక సంక్షేమ పథకాలు అందించిన ఆత్మబంధువు కేసీఆర్‌అని కొనియాడారు. రైతులు అరచిగీపెట్టినా, హరిగోస పడుతున్నా కరెంటు ఇవ్వని అసమర్థ ప్రభు త్వమని ఘాటుగా విమర్శించారు. నీటి లభ్యత ఉన్నా ఆంధ్రా ప్రయోజనాల కోసం శ్రీశైలం నుంచి 110 టీఎంసీ నీళ్లు ఆంధ్రాకు దోచి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాములు నాయక్ మా ట్లాడుతూ తన పంట ఎండి బాధపడుతుంటే ఒక్క కాంగ్రెస్ నాయకులు పరామర్శించిన పాపాన పోలేదని , నిరంజన్ రెడ్డి ధైర్యం నింపి రూ. 5వేలు ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య, జంప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ మళ్లీ వలసబాట..!

- సీఎం సొంత జిల్లాలో దారుణ పరిస్థితులు
- తలాపున కృష్ణ, తుంగభద్ర నదులు
- సాగునీటికి కటకటతో అన్నదాత తిప్పలు
- కరెంటు కోతలతో ఎండుతున్న పంటలు
- పాలం పనులు లేక రైతుల పట్నంబాట
- సీఎం సొంత జిల్లాలో దారుణ పరిస్థితులు

హైదరాబాద్, నవంబర్ 07: ఉమ్మడి మహబూబ్‌నగర్ అంటే ఒకప్పుడు వలసల జిల్లా. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆ తలరాతను మార్చారు. పాలకుడిగా పాలమూరు జిల్లాకు కృష్ణమ్మను పరుగులు పెట్టించి, వలసలు వాపస్ వచ్చేలా చేశారు. అంతేకాదు.. ఇరుగుపొరుగు ప్రాంతాల నుంచి ఆ జిల్లాకే వలసలు వచ్చేలా చేయగలిగారు. కానీ.. కాంగ్రెస్ పాలనలో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది.ఉమ్మడి పాలమూరు జిల్లాలో కరువు ఛాయలు అలుముకుంటున్నాయి. ఓవైపు ఎల్‌నినోతో వర్షాభావ పరిస్థితులు, మరోవైపు కరెంట్ కోతలు అన్నదాతలను కుంగదీస్తున్నాయి. తలాపున కృష్ణ, తుంగభద్ర, భీమా నదులు ప్రవహిస్తున్నా.. సొంత జిల్లా రైతులకు సాగునీరు అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారు. దీంతో నడిగడ్డగా పిలిచే జోగుళాంబ గద్వాల జిల్లాకు చెందిన రైతులు మళ్లీ వలసబాట పడుతున్నారు. గట్టు మండలంలో 'నమస్తే తెలంగాణ' బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించగా, విషాదకర వాతావరణం కనిపించింది.

రిమాండ్ రిజెక్ట్..!

- బలంగా వాదనలు వినిపిస్తున్న బీఆర్ఎస్ లీగల్ టీమ్
- సర్కార్ అత్యుత్సాహానికి చెంపపెట్టులాంటి తీర్పులు
- బలంగా వాదనలు వినిపిస్తున్న బీఆర్ఎస్ లీగల్ టీమ్
- ఎమ్మెల్సీలు తాతా మధు నుంచి దూదిమెట్ల వరకు..
- Dudiపశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు.. అరెస్టులు
- చట్టపరిధిలో రిమాండ్లను రిజెక్ట్ చేస్తున్న కోర్టులు



హైదరాబాద్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో ప్రజాకంఠక కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు.. న్యాయస్థానాలు ముకుతాడు వేస్తున్నాయి. అక్రమంగా పెట్టే కేసులకు జ్యుడీషియల్ రిమాండ్, పోలీసు కస్టడీలు ఉండబోవంటూ న్యాయమూర్తులు హితబోధ చేస్తూనే.. బాధితులకు బెయిల్ మంజూరు చేస్తున్నారు. ఒక్కోసారి ప్రభుత్వానికి చెంపపెట్టులాంటి తీర్పులు ఇస్తూ.. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను న్యాయస్థానాలు కాపాడుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ విధానాలు, పాలనాపరమైన నిర్ణయాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలు, సోషల్ మీడియా యాక్టివిస్టులు, జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టిస్తున్నది.అంతేకాదు.. అర్ధరాత్రి వేళల్లో భయభ్రాంతులకు గురిచేసేలా అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా, అధికార పార్టీ నేతలపై విమర్శలు చేసినా ప్రభుత్వ పెద్దలు పోలీసులను రంగంలోకి దించుతున్నారు. ఈ క్రమంలో పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి న్యాయస్థానాల ముందు హాజరుపర్చగా.. కొన్ని కీలక కేసుల్లో పోలీసులు కోరిన జ్యుడీషియల్ రిమాండ్‌ను న్యాయమూర్తులు తిరసరిస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో పోలీస్ కస్టడీ పిటిషన్లను కొట్టి వేస్తూనే ఉన్నారు. ఇంకొన్ని కేసుల్లో అరెస్టు చేయకుండా చట్టప్రకారం నోటీసులు ఇవ్వాలని ఆదేశిస్తున్నారు. అయినా, పోలీస్ వ్యవస్థలో, రాజకీయ నేతల్లో ఎలాంటి మార్పు రావడమే లేదని బీఆర్ఎస్ నేతలు ధ్వజమెత్తుతున్నారు.ప్రశ్నిస్తున్న ప్రతిసారి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అరెస్టులను ఎదుర్కొంటున్న వారిలో బీఆర్ఎస్ నేతల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తున్నది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభా పక్ష ఉపనేత హరీశ్‌రావు నుంచి సామాన్య కార్యకర్తల వరకూ కేసులు నమోదు చేస్తూనే ఉన్నారు. ఈక్రమంలో ఒక్కొకరిపై నాలుగైదు కేసులను నమోదు చేశారు. మన్నె క్రిశాంక్, కొణతం దిలీప్ వంటి వారిపై పదుల సంఖ్యలో అక్రమ కేసులు నమోదయ్యాయి. అయినా వారిని అరెస్టు చేసి, డైవర్షన్ పాలిటిక్స్ కోసం వాడుకున్నారే తప్ప..వారిని జైలుకు పంపలేకపోయారు. ఎందుకంటే న్యాయబద్ధంగా చేస్తున్న వారి పోరాటాలకు న్యాయస్థానాలు, న్యాయమూర్తులు అండగా నిలుస్తున్నారు. పోలీసులు కోరే జ్యుడీషియల్ రిమాండ్‌లు, కస్టడీ పిటిషన్లను కొట్టివేస్తున్నారు. అలా న్యాయస్థానాలు, న్యాయమూర్తుల నుంచి రిలీఫ్ పొందిన వారిలో తాజాగా దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, మన్నె క్రిశాంక్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, మహేశ్ ముదిరాజ్, మహేందర్‌రెడ్డి, బాల్క సుమన్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, నల్లబాలు, గౌతమ్, అశోక్‌రెడ్డి, నల్ల బాలు, ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి, జర్నలిస్టులు శంకర్, శివారెడ్డి తదితరులు ఉన్నారు. ప్రభుత్వ అక్రమ కేసులు, నిర్బంధాలు, అరెస్టులను ఎదుర్కొన్న వారిలో నమస్తే తెలంగాణ విలేకరి కొండా సతీశ్, జర్నలిస్టులు విజయారెడ్డి, రేవతి, తన్వీయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, సుమిత్, రాజ్‌కుమార్, రంజిత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సులభంగా వాహన యాజమాన్య బదిలీ



- అడ్డంకులను తొలగించిన రాష్ట్ర రవాణా శాఖ
- ఎన్వోసీ, ఈ-కేవైసీ అప్‌డేట్ కూడా సులువే

హైదరాబాద్, నవంబర్ 07: ఇతర రాష్ట్రాల వాహనాలను కొనుగోలు చేసే తెలంగాణ వాసులకు, మన రాష్ట్రంలో రిజిస్టర్ అయిన వాహనాలను ఇతర రాష్ట్రాల్లోని వారికి అమ్మేవారికి యాజమాన్య హక్కుల బదిలీలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించినట్టు తెలంగాణ రవాణాశాఖ ఉన్నతాధికారులు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ వాహన్ సిటిజన్ సర్వీసెస్ పోర్టల్ ద్వారా మూడు కీలక సేవలను ఆన్‌లైన్‌లోనే పొందే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు.తద్వారా వాహన యాజమాన్య బదిలీ (ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఓనర్‌షిప్), ఇతర రాష్ట్రాలకు వాహనాన్ని తరలించేందుకు ఎన్వోసీ, వాహన యజమానుల ఈ-కేవైసీ అప్‌డేట్ డిజిటల్ విధానంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. యాజమాన్య బదిలీ ప్రక్రియ రెండు దశలుగా విభజించారు. ఆధార్ ఓటీపీ ద్వారా గుర్తింపును నిర్ధారించి కొనుగోలుదారు వివరాలు, సంబంధిత ఆర్టీవో కార్యాలయాన్ని ఎంపిక చేయాలి. దీంతో ఒక అప్లికేషన్ నంబర్ జనరేట్ అయి కొనుగోలుదారు మొబైల్‌కు చేరుతుంది. ఆ అప్లికేషన్ నంబర్ ఆధారంగా కొనుగోలుదారు తనవంతు ప్రక్రియను పూర్తి చేయాలి. ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఓనర్ షిప్ (బయ్యర్) ఎంపిక చేసుకుని ఆధార్ ఓటీపీ ధ్రువీకరణ అనంతరం ప్రస్తుత చిరునామాను నమోదు చేయాలి. వాహనంపై నేర రికార్డులేమైనా ఉన్నాయేమో తెలుసుకునేందుకు ఎన్‌సీఆర్‌బీ నివేదికను పరిశీలించాలి. అనంతరం ఫీజు చెల్లించి, రసీదు పొందాలి. కొనుగోలుదారు, విక్రేత వరుసగా ఆధార్ ఓటీపీ ద్వారా ఈ-సైన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ఇరువురి నుంచి తుది సమర్పణ పూర్తయ్యాక సదరు లావాదేవీ ఆటోమేటిక్‌గా ఆమోదం పొందుతుంది. అనంతరం ఆర్టీవో కార్యాలయం నుంచి కొత్త ఆర్సీ జారీ అవుతుంది. కొత్త యజమాని వివరాలు పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయి.

మన పండుగ.. మన బాధ్యత..
మన ప్రకృతి.. మన భవిష్యత్తు!







- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం కాలుష్యాన్ని నివారిద్దాం
- హరిత దీపావళికి స్వాగతం పలుకుదాం!
- పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా 'హరిత దీపావళి' ప్రచారం
- బాణాసంచా రహిత పండుగతో కాలుష్యానికి చెక్ పెట్టాలి
- నవంబర్ 8 వరకు దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు..
- పర్యావరణహిత వేడుకలకు ప్రజలు సహకరించాలి.

హైదరాబాద్, నవంబర్ 07: పర్యావరణ పరిరక్షణ, వాయు కాలుష్య నియంత్రణ, ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రధాన లక్ష్యంగా దేశవ్యాప్తంగా 'హరిత దీపావళి' ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటూనే ప్రకృతికి హాని కలగకుండా, గాలి నాణ్యత దెబ్బతినకుండా పర్యావరణహిత పద్ధతులను అనుసరించాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. బాణాసంచా వినియోగాన్ని తగ్గించడం, కాలుష్యాన్ని నియంత్రించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో బాధ్యతాయుతమైన ఆలోచనను పెంపొందించడం ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశం. కేంద్ర పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మద్దతుతో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ సంస్థ భారత విభాగం (డబ్ల్యూడబ్ల్యూఎఫ్--ఇండియా) ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ఏడాది అక్టోబర్ 20 నుంచి నవంబర్ 8వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగంగా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న 'మిషన్ లైఫ్' కార్యక్రమానికి అనుగుణంగా హరిత దీపావళి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బాణాసంచాతో వాయు కాలుష్యం.. ప్రజారోగ్యానికి ముప్పు దీపావళి పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చడం వల్ల వాతావరణంలో పొగ, ధూళి కణాలు, వివిధ రకాల కాలుష్యకారకాలు పెరిగే ప్రమాదం ఉంది. దీనివల్ల గాలి నాణ్యత తగ్గడమే కాకుండా శ్వాసకోశ సమస్యలు, కళ్ల మంట, గొంతు ఇబ్బందులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు వాయు కాలుష్య ప్రభావానికి ఎక్కువగా గురయ్యే ప్రమాదం ఉంది. బాణాసంచా పేలుళ్లతో శబ్ద కాలుష్యం కూడా పెరుగుతుంది. పెద్ద శబ్దాలు చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారికి ఇబ్బందులు కలిగించ డంతోపాటు పెంపుడు జంతువులు, పక్షులపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అంతేకాకుండా బాణాసంచా తయారీ, వినియోగం, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలు పర్యావరణంపై అదనపు భారాన్ని మోపుతాయి. ఈ నేపథ్యంలో పండుగ ఆనందం ఇతరులకు ఇబ్బందిగా మారకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నవారు సూచిస్తున్నారు. ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించడం, వ్యర్థాలను తగ్గించడం, పర్యావరణానికి హాని కలిగించే అలవాట్లను మార్చుకోవడం, స్థిరమైన జీవన విధానాలను అలవర్చుకోవడం 'మిషన్ లైఫ్' ప్రధాన ఉద్దేశాల్లో భాగంగా ఉన్నాయి. ఈ లక్ష్యాలకు అనుగుణంగా హరిత దీపావళి ప్రచారం ప్రజల్లో పర్యావరణ స్పృహను పెంపొందించేందుకు దోహదపడనుంది. పండుగల సమయంలో మాత్రమే కాకుండా ఏడాది పొడవునా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, వ్యక్తిగత బాధ్యతగా ప్రకృతిని కాపాడుకోవాలని ఈ ప్రచారం సూచిస్తోంది. ప్రతి కుటుంబం తన వంతుగా కాలుష్యాన్ని తగ్గించే చర్యలు చేపడితే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుంది.

ఉచితాలు వద్దు.. ఉపాధి ముద్దు!

- తెలుగు రాష్ట్రాల్లో ప్రజల మైండ్ సెట్ మారాలి ఉచితాలు యమ డేంజర్
- ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో రూ.10 లక్షల కోట్లు దాటిన అప్పులు
- అధికారం కావాలంటే ఉచితాలు ఇవ్వాలి అనే ఫీల్ లో రాజకీయ పార్టీలు
- రాష్ట్రాల శక్తి దాటిహామీలు
- హామీల అమలు కోసం అప్పులవేట
- రాష్ట్ర అప్పులు అంటే ప్రజల అప్పులే
- ఏ రాజకీయ పార్టీ అప్పులు కట్టదు.. ప్రతి రూపాయి మళ్లీ ప్రజలే కట్టాలి
- అవసరం లేని ఉచితాలతో అనర్థాలు
- దుర్వినియోగం అవుతున్న అనేక స్కీమ్ లు
- రాష్ట్ర సంపద, జీతాలు వడ్డీలకే సరిపోతున్న పరిస్థితి
- రకరకాల పన్నులతో మధ్య తరగతిపై నడ్డివిరిగే భారం
- ప్రజలే చైతన్యంతో ముందుకు రావాలి ఇదే సామాజిక వేత్తల సూచన



రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆదాయం కంటే ఖర్చులు తక్కువగా ఉండాలి. అలాగే రాబడి కంటే వ్యయం తగ్గాలి. అయితే ఏపీతో పాటు పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఉచిత పథకాలను పోటీపడి అమలు చేస్తున్నాయి. ఫలితంగా ఉచిత పథకాల భారం ప్రభుత్వ ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తుందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఉచితాలు తీసుకునేటప్పుడు బాగున్నప్పటికీ తర్వాత అవే డేంజర్ రాష్ట్ర భివృద్ధికి ఆటంకాలుగా మారుతాయని నిపుణులు చెబుతున్నారు. ఉచితాలు వద్దు.. ఉపాధి ముద్దు అనే నినాదం రాష్ట్ర యువత వివిధ వర్గాల మధ్య ప్రభుత్వ పథకాలు, ఆర్థిక పరిస్థితిపై జరుగు తున్న చర్చకు అద్దం పడుతోంది.. ఆ దిశగా తెలుగు రాష్ట్రాల ప్రజల మైండ్ సెట్ కూడా మారాలి. నిజంగా అవసరమైన వారు మాత్రమే ఉచితాలు తీసుకుని.. అవసరం లేని వారు స్వచ్ఛం దంగా ఉచిత పథకాల లబ్దిదారుల జాబితా నుంచితప్పుకుంటే చాలా వరకు ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గే అవకాశం ఉంటుంది. ఉచిత పథకాల పట్ల అలాగే ఉపాధి, అభివృద్ధి ప్రాధాన్యతలపై రాజకీయ నేతలు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వంటి ప్రముఖులు వివిధ సందర్భాల్లో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు..

దుర్వినియోగం అవుతున్న.. అనేక స్కీమ్ లు
రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టి అమలు

చేస్తున్న అనేక పథకాలు దుర్వినియోగం అవుతున్నాయి. లబ్దిదా రుల జాబితాలో అనర్హులు కూడా చేరిపోతున్నారు. ఫ్రీగా వస్తు న్నాయనే సరికి మూడంతస్తుల భవనాల్లో ఉండే జమిందార్లు, కార్లలో తిరిగే లక్షాధికారులు కూడా ఉచితాల కోసం ఎగబడు తున్నారు. ఎన్నికలు వస్తే చాలు మేనిఫేస్టోలో ఉచితాలకే పెద్దపీట వేస్తున్న పరిస్థితి తయారైంది. తాము అధికారంలోకి రావాలంటే ఉచితాలు ప్రకటించాల్సిందేనన్న భావనకు ప్రధాన పార్టీలు వచ్చేస్తున్నాయి. గతంలో వైసీపీ ఉచిత పథకాలను అమలు చేసింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడాపేదలకోసం సూపర్ సిక్స్ పేరుతో అనేక పథకాల ద్వారా పేదలకు ఆర్థిక ప్రయోజనాలను చేకూరుస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల వలలో చిక్కుకుంటున్న ఓటర్లు ఎక్కువ ఉచి తాలు ప్రకటించిన వారికి అనుకూలంగా తీర్పు ఇస్తున్నారు.

ఇప్పటికే ఏపీ, తెలంగాణలో రూ. 10 లక్షల కోట్లు దాటిన అప్పులు

ఏపీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి కార్య క్రమాల కోసం ఇప్పటికే వివిధ మార్గాల ద్వారా రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు తీసుకొచ్చినట్లు గణాంకాలు చెబుతు న్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం 2026లో చేసిన అప్పులతో కలిపి ఇప్పటికే రూ. 10 లక్షల కోట్లు దాటడం పట్ల ఆర్థిక నిపుణులు ప్రభుత్వ వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. 2026 బడ్జెట్ అంచనాల ప్రకారం ఏపీ అప్పులు రూ.6.45 లక్షల కోట్లు ఉన్నాయి. గడిచిన 6 నెలల్లో మరికొన్ని అప్పులను తీసుకొ చ్చారు. 2024లో రూ.4.92 లక్షల కోట్లు ఉండగా.. 2025లో రూ.5.65 లక్షల కోట్లకు అప్పు పెరిగింది. ప్రస్తుత ఏడాది బడ్జెట్ నాటికి ఆ అప్పుల జాబితా రూ.6.45 లక్షలకోట్లకు చేరింది. గడిచిన మూడేళ్లగా తీసుకుంటున్న అప్పులను పరిశీలిస్తే గతం కంటే 14.31 శాతం అప్పులు పెరిగినట్లు ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇదే సందర్భంలో ప్రభుత్వం పేదప్ర జల కోసం ప్రవేశపెడుతున్న ఉచిత పథకాలకు కూడా బడ్జె ట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. ప్రస్తుతం ఆ పథ కాలు పూర్తి స్థాయిలో నిధులు ఖర్చు చేయాలన్నా అమరావతి రాజధానితో పాటు పోలవరం వంటి ప్రధాన జలాశయాలు పూర్తి చేయాలన్నా, కేంద్ర సాయం, అప్పులపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రతీ ఏటా పెరిగిపోతున్న అప్పులకు వడ్డీ చెల్లించ డానికే రాష్ట్ర ఆదాయం లో ఎక్కువ శాతం ఖర్చు చేయాల్సి వస్తోంది. శ్రీలంక వంటి దేశాల ఆర్థిక సంక్షోభాలను ఉదాహ రణగా చూపిస్తూ ఇప్పటికైనా వ్యూహాత్మకంగా అప్పులను తగ్గించుకుంటూ సంపద సృష్టిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే దృష్టిసారిం చారు. ఆ ఫలాలు పూర్తిస్థాయి లో అందాలంటే ఇంకా కొంత సమయం పట్టే అవకాశం ఉంది.

రాష్ట్ర అప్పులు అంటే.. ప్రజల అప్పులే

రాష్ట్రాలు అప్పుల్లో ఉంటే ఆ రాష్ట్ర ప్రజలు కూడా అప్పుల్లో ఉన్నట్టే. ఆదాయం లేకుండా ఉచితాలు అమలు చేసుకుంటూ పోతే ప్రజలు కూడా ఆ దిశగా ఉచిత పథకాల కోసం ఎగబడితే రాష్ట్రాలు చేసిన అప్పులను ఆ తర్వాత రాష్ట్ర ప్రజలే పన్నుల రూపంలో భారం మోయాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అప్పులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రజలపైనే భారం పడతాయి. అప్పుల వడ్డీల చెల్లింపుల కోసం ప్రభుత్వాలు ఖర్చు చేయాల్సి రావడంతో, అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమానికి, మౌలిక సదుపాయాలకు వెచ్చించే నిధులు తగ్గి, సాధారణ ప్రజలపై పన్నుల రూపంలో భారం పడుతుంది. అప్పులను కేవలం ఉచిత పథకాలకే కాకుండా విద్య, వైద్యం, ఆస్తులు సృష్టించే ప్రాజెక్టులకు వెచ్చిస్తేనే ఆర్థిక వ్యవస్థకు భద్రత ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

ఏ రాజకీయ పార్టీ అప్పులు కట్టదు
అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలు రాష్ట్ర

ప్రజలకు ఉచిత పథకాల ఆశ చూపుతున్నాయి. రాష్ట్ర ఆదా యానికి మించి రాజకీయ పార్టీలు హామీలిచ్చేస్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, వైసీపీ, టీడీపీ ప్రభుత్వాలు గత ప్రభుత్వాలు చేసిన అప్పులను పెంచుతూ వస్తున్నాయే తప్ప వచ్చే ఆదాయంలోపే పథకాలను అమలు చేయలేకపోతుంది. ప్రజలు కూడా ఆలోచన చేయాలి. రాజకీయ పార్టీలు అప్పులు కట్టవని తెలుసుకోవాలి. కేవలం అధికారంలోకి వచ్చేందుకు మాత్రమే పోటీపడి ఉచిత పథకాల హామీలిస్తారని, వాటిని అమలు చేయా లంటే కొన్ని సందర్భాల్లో సాధ్యం కాకపోవచ్చు. రాష్ట్ర ప్రజలు వాస్తవాలు గుర్తించి రాజకీయ పార్టీల మాటలు అటుంచి ప్రభు త్వాలపై ఆర్థిక భారం పడకుండా అవసరమైన మేరకు మాత్రమే ఉచితాలు ఆశించాలని, ఆ దిశగా ప్రతిఒక్కరు ఆలోచన చేయా లని, అప్పుడే భవిష్యత్తు తరాలకు బలమైన ఆర్థిక వనరులను రాష్ట్రం అందించగలుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు చేసే అప్పులను ఆయా పార్టీలు సొంతంగా చెల్లించవు. ప్రజాధనం పన్నుల రూపంలో ప్రతి రూపాయిని మళ్లీ ప్రజలే చెల్లించాల్సి ఉంటుంది. ఇది ప్రజాస్వామ్య ఆర్థిక వ్యవస్థలోని ప్రాథమిక సూత్రం. ప్రభు త్వం తరపున చేసే అప్పులన్నీ అధికారికంగా ప్రభుత్వ ఖాతాలోకి వెళ్తా యి. ప్రభుత్వం తీసుకునే రుణాలకు అసలు, వడ్డీలను చెల్లించ డానికి ప్రజలు కట్టే వివిధ రకాల పన్నులను ఉపయోగి స్తారు. ప్రభుత్వం చేసే అప్పులు, వాటి వడ్డీల భారం పెరిగే కొద్దీ, బడ్జెట్లో చాలా భాగం వాటిని తీర్చడానికే సరిపోతుంది. దీనివల్ల రోడ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కేటాయించే నిధులు తగ్గుతాయి. రాష్ట్ర అప్పులు పెరిగిన ప్పుడు, ఆ భారాన్ని జనాభాతో భాగించి తలసరి అప్పుగా లెక్కిస్తారు. అంటే పరోక్షంగా ప్రతి పౌరుడిపై ఆ అప్పు భారం పడుతుంది. అందువల్ల ఉచిత పథకాలు, ఇతర ప్రభుత్వ వ్యయాల కోసం చేసే అడ్డగోలు అప్పులు భవిష్యత్తులో పన్నుల పెంపు, సేవల ధరల పెరుగుదల రూపంలో తిరిగి సామాన్య ప్రజలపైనే పడతాయని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే

ఎండిపోతున్న పంటలు



తీవ్రంగా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల జిల్లా దొంతాపూర్ గ్రామంలో ఎండిపోయిన వరి, పత్తి పంటలను పరిశీలించిన కొప్పుల ఈశ్వర్

కరువు మండలాల రైతులకు తక్షణమే పరిహారం మరియు ఆర్థిక సహాయం విడుదల చేయాలని డిమాండ్

దొంతాపూర్ ఎత్తిపోతల పథకం మోటార్ల మరమ్మతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ

బలగం టీవీ, ధర్మపురి

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అవగాహనారాహిత్యం వల్లే రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు కొప్పుల ఈశ్వర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కరువు ఎదుర్కొంటున్న మండలాల్లో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామంలో సాగునీరు అందక ఎండిపోతున్న వరి, పత్తి పొలాలను శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటలు ఎండిపోయి తీవ్ర దిగ్భ్రాంతిలో ఉన్న మండల లింగయ్య, మండల భీమయ్య, చంద్రయ్య తదితర రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. కష్టపడి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో సాగునీరు అందక వృథా అవుతున్నాయని, కనీసం పెట్టిన పెట్టుబడి కూడా దక్కే పరిస్థితి లేదని రైతులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

లిఫ్ట్ మోటార్ల నిర్వహణలో వైఫల్యం:

ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో రూ.400 కోట్ల వ్యయంతో ఆర్.ఎఫ్.ఎల్ నుంచి ముత్తూరు వరకు 14 ఎత్తిపోతల (లిఫ్ట్) పథకాలను ఏర్పాటు చేశామని, అందులో దొంతాపూర్ లిఫ్ట్ కూడా ఒకటని గుర్తు చేశారు. గత 6 నెలలుగా దొంతాపూర్ లిఫ్ట్‌లో 2 నుండి 3 మోటార్లు మరమ్మతుకు గురైనా ప్రస్తుత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

ముందస్తు చర్యలు శూన్యం:

ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ముందే తెలిసినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు నివారణ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. గోదావరి నదిలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి ఎత్తిపోతలు చేపట్టకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఎండిపోయిన పంటలను నమోదు చేసి బాధిత రైతులకు తక్షణమే పంట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, అయ్యోరి రాజేష్, సంగి శేఖర్ తదితర బీఆర్ఎస్ నాయకులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏఎస్‌డీడీ ఓటర్లకు ఎన్నికల సంఘం మరో అవకాశం

నవంబర్ 21లోగా దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపు

కరీంనగర్ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ముసాయిదా జాబితా నుంచి గల్లంతైన 1.77 లక్షల మంది ఓటర్లు

అనుబంధం (Annexure) ఎ, బి, సి ల ద్వారా దరఖాస్తులకు అవకాశం; ఈసీఐ నెట్ (ECI Net) యాప్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు సదుపాయం

బలగం టీవీ, కరీంనగర్

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR-2026) ప్రక్రియలో భాగంగా ఏఎస్‌డీడీ (ASDD - Absentee, Shifted, Dead, Duplicate) జాబితాలోకి చేరి ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు కోల్పోయిన అర్హులైన ఓటర్లకు ఎన్నికల సంఘం తిరిగి ఓటు హక్కు పొందేందుకు మరొక సువర్ణావకాశం కల్పించినట్లు కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. రకరకాల సాంకేతిక, వ్యక్తిగత కారణాల వల్ల ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించలేకపోయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

జిల్లాలో 1.77 లక్షల మంది ఓటర్లకు లబ్ధి:

ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియ నిర్వహణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గైర్హాజరైన వారు, నివాస స్థలాలు మారిన వారు, మరణించిన వారు మరియు డూప్లికేట్ కేటగిరీల కింద మొత్తం 1,77,102 మంది ఓటర్లను ఏఎస్‌డీడీ (ASDD) జాబితాలో చేర్చినట్లు కలెక్టర్ వివరాలు వెల్లడించారు.

నియోజకవర్గాల వారీగా ఏఎస్‌డీడీ జాబితా వివరాలు:

కరీంనగర్: 1,00,618 మంది

చొప్పదండి: 28,601 మంది

హుజూరాబాద్: 28,225 మంది

మానకొండూరు: 19,658 మంది

ఎన్యుమరేషన్ పత్రాలు సమర్పించని వీరి వివరాలను అన్ని పోలింగ్ కేంద్రాలు, గ్రామపంచాయతీలు మరియు పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాల నోటీసు బోర్డులలో ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించనున్నారు.

మూడు ప్రత్యేక అనుబంధాల (Annexures) ద్వారా దరఖాస్తుల స్వీకరణ:

అర్హత కలిగిన ఓటర్లు తమ పరిస్థితులకు అనుగుణంగా క్రింది విధాలుగా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు:

అనుబంధం – ఎ (Annexure - A): ఓటరు పేరు, గుర్తింపు సంఖ్య (EPIC), ప్రస్తుత చిరునామా మరియు కుటుంబ సభ్యుల వివరాలతో కూడిన ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాలి.

అనుబంధం – బి (Annexure - B): గతంలో ఫారం ఇవ్వకపోయినా, ప్రస్తుతం అదే చిరునామాలో నివసిస్తున్న



ఓటర్లు ఫారం సమర్పించలేకపోవడానికి గల సరైన కారణాలను వివరిస్తూ డిక్లరేషన్ (ప్రకటన పత్రం) ఇవ్వాలి.

అనుబంధం – సి (Annexure - C): రాష్ట్రంలోని వేరే ప్రాంతానికి నివాసం మారిన వారు పాత, కొత్త చిరునామాలు, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలు మరియు నివాస ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.

నవంబర్ 21లోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం:

ఓటర్లు తమ దరఖాస్తులను నేరుగా సంబంధిత ఈఆర్ఓ (ERO), ఏఈఆర్ఓ (AERO), బీఎల్ఓ (BLO) లకు అందించవచ్చు లేదా 'ECI Net' యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. కాగా, కొత్త ఓటరు నమోదు కోసం ఇప్పటికే ఫారం-6 సమర్పించిన వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం ఇవ్వాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు.

బూత్ స్థాయి అధికారులు (BLO) స్వయంగా ఇంటింటికీ వెళ్లి సంబంధిత ఓటర్లను సంప్రదించాలని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాబోయే నవంబర్ 21వ తేదీ నాటికి ఈ సవరణ ప్రక్రియ అంతటినీ సమగ్రంగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశాలు జారీ చేశారు.

స్మశానమే నివాసం.. అమృతకు 'బండి' ఆపన్నహస్తం

-తక్షణ సాయంగా రూ.50 వేలు..

-డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

సొంత ఇల్లు లేక స్మశానాన్నే నివాసంగా మార్చుకుని, అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడితో కలిసి దుర్భర జీవితం గడుపుతున్న చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన మర్రిపల్లి అమృతకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అండగా నిలిచారు. బాధితురాలికి తక్షణ సాయంగా రూ.50 వేలు పంపించారు.ఈ నగదును బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ద్వారా అమృతకు అందజేశారు. అమృత దుస్థితిని తెలుసుకున్న బండి సంజయ్ జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్‌తో ఫోన్‌లో మాట్లాడి కుటుంబ పరిస్థితులను వివరించారు. అమృతకు తక్షణమే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడితో కలిసి స్మశానంలో నివసిస్తూ తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్న అమృత కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలవాలని బండి సంజయ్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. డబుల్ బెడ్రూం ఇల్లు



మంజూరైన వెంటనే ఇంటికి అవసరమైన గృహోపకరణాలతోపాటు కుటుంబానికి సరిపడా నిత్యావసర సరుకులు అందించాలని సూచించారు.



పాత నేరస్థులపై పోలీసుల ప్రత్యేక నిఘా

-అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు.. కదలికలపై ఆరా

-తరచూ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు..

ఎస్పీ మహేష్ బి. గితే

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రి వేళల్లో పాత నేరస్థుల ఇళ్లకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా గతంలో వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులు ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారు, ఏం చేస్తున్నారు, వారి కార్యకలాపాలు ఏమిటి, ఎవరితో సంబంధాలు కొనసాగిస్తున్నారనే అంశాలపై పోలీసులు ఆరా తీశారు. తిరిగి నేరాలకు పాల్పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ.. గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల కదలికలపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా తిరిగి నేరాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో నేరాల నియంత్రణకు నిరంతర గస్తీ, ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామని, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.



గంభీరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిని

ప్రారంభించాలని బీజేపీ ధర్నా...



బలగం టీవీ,గంభీరావుపేట:

నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ అధ్వర్యంలోమండల అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా వద్దకు ఎస్సై బాలరాజు చేరుకుని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో బీజేపీ నాయకులకు ఫోన్‌లో మాట్లాడించారు. ఈ సందర్భంగా వారం రోజుల్లో అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బందిని ఏర్పాటు చేసి ఆసుపత్రిని ప్రారంభిస్తామని డీఎంహెచ్‌వో హామీ ఇచ్చారు. అనంతరం తహసీల్దార్ మారుతీరెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ అభినయ్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ.1.56 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు పూర్తయి దాదాపు రెండేళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడం విచారకరమన్నారు. భవనం సిద్ధంగా ఉన్నప్పటికీ వైద్య సేవలు అందుబాటులో లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆసుపత్రిని తక్షణమే ప్రారంభించి అవసరమైన వైద్యులు, సిబ్బంది, మందులు, వైద్య పరికరాలను సమకూర్చాలని, 24 గంటల పాటు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికారులు ఇచ్చిన హామీ మేరకు వారం రోజుల్లో ఆసుపత్రిని ప్రారంభించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించడంతో పాటు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నిర్మాణం పూర్తయిన ఆసుపత్రిని మరింత ఆలస్యం చేయకుండా ప్రారంభించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవసాని కృష్ణ, డాక్టర్ సత్యనారాయణ, మల్లేష్ యాదవ్, దేవేందర్ యాదవ్, గంట అశోక్, ఎలేందర్, నర్సింలు, పొన్నాల మహేష్, బండ దేవయ్య, స్వామి రాజు, సర్వోత్తమ్, రవీందర్ నాయక్, బాలయ్య, శ్రీనివాస్ చారి, తిరుపతి, దేవేందర్ గౌడ్, దేవరాజు, పుల్యా నాయక్, రాజు, భాస్కర్ నాయక్, ఎల్లం, శ్రీనివాస్ గౌడ్, రాజేష్, మల్లేష్ గౌడ్, నారాయణ, నవీన్, నరేష్, ప్రశాంత్, డాక్టర్ అశోక్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహితంగా

నాంపల్లి పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు..

బలగం టీవీ, వేములవాడ:

వేములవాడ అర్బన్ మండలంలోని నాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. చెడుపై మంచి కలిసిన రోజును అందరు జరుపుకోవాలని దీపావళిని కాలుష్యరైతంగా పర్యావరణహితంగా జరుపుకోవాలని సంకల్పంతో నీటి దీపాలను వెలిగించి ఘనంగా దీపావళి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వత్సల, ఉపాధ్యాయులు ఉమాదేవి, రజిత,వినయ్ కోల, శైలజ,సన, రూసో ఛత్రోపాధ్యయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



దీపావళి పేరుతో రూ.8,000 ఇస్తామంటూ వస్తున్న ఫేక్ మెసేజ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- సమాచార హక్కు వికాస సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మంద వంశీకృష్ణ



బలగం టీవీ, ఇల్లంతకుంట:

దీపావళి పండుగ సందర్భంగా దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం రూ.8,000 అందిస్తుందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని సమాచార హక్కు వికాస సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మంద వంశీకృష్ణ కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరుతో కేంద్ర ప్రభుత్వం దీపావళి కానుకగా రూ.8,000 అందిస్తుందంటూ సైబర్ నేరగాళ్లు నకిలీ సందేశాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TGCSB) హెచ్చరించినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి ఫేక్ మెసేజ్‌లలో వచ్చే అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని సూచించారు.

ప్రజలు ఏదైనా లింక్‌పై క్లిక్ చేసే ముందు 'PAUSE.. THINK.. VERIFY' అనే సైబర్ భద్రతా సూత్రాన్ని తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రభుత్వ పథకాల పేరుతో డబ్బులు జమ చేస్తామని చెప్పి ఎవరైనా OTP, బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్ నంబర్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని హెచ్చరించారు. పండుగల సమయంలో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మంద వంశీకృష్ణ సూచించారు. ఇలాంటి మోసపూరిత సందేశాలు లేదా సైబర్ నేరాలకు గురైతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంద వంశీకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



యెమెన్‌లో మళ్లీ రగిలిన అంతర్యుద్ధం

సనా సమీపంలో వైమానిక దాడులు.. 22 మంది మృతి!

సనా సమీపంలోని ఆల్-షరియా గ్రామంపై వైమానిక దాడుల్లో 22 మంది మృతి, 30 మందికి గాయాలు

మృతులలో అధికంగా మహిళలు, పిల్లలే ఉన్నట్లు హౌతీ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడి

సౌదీ అరేబియా దాడులకు పాల్పడిందని హౌతీ ప్రతినిధి అనీస్ అలస్టాహీ ఆరోపణ

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:

యెమెన్ రాజధాని సనా సమీపంలోని ఒక గ్రామంలోని నివాస గృహాలపై శనివారం (నవంబర్ 07) జరిగిన వైమానిక దాడుల్లో కనీసం 22 మంది మరణించగా, మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారని హౌతీల ఆధ్వర్యంలో నడుస్తున్న ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మృతులు, గాయపడిన వారిలో ఎక్కువమంది మహిళలు, చిన్నారులే ఉన్నారని మంత్రిత్వ శాఖ ప్రతినిధి అనీస్ అలస్బాహీ తెలిపారు.

ఈ దాడులకు సౌదీ అరేబియానే కారణమని అనీస్ అలస్బాహీ ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై సౌదీ సమాచార మంత్రిత్వ శాఖ నుండి తక్షణమే ఎలాంటి అధికారిక స్పందన లభించలేదు.

ముదిరిన వైమానిక దాడులు - పెరిగిన మృతుల సంఖ్య:

గత వేసవిలో ఇరువర్గాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందం (Truce) చెడిపోవడంతో యెమెన్‌లో అంతర్యుద్ధం తీవ్ర రూపం దాల్చింది.

మార్కెట్‌పై దాడి: శనివారం జరిగిన ఘటనకు సరిగ్గా ఒక రోజు ముందు (శుక్రవారం), దక్షిణ యెమెన్‌లోని ఒక రద్దీగా ఉండే మార్కెట్‌పై జరిగిన వైమానిక దాడిలో కనీసం 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి పరస్పరం హౌతీలు, సౌదీ మద్దతు గల యెమెన్ సైన్యం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు.

ప్రథమ చికిత్స బృందాలపైనా దాడులు: ఆల్-షరియా గ్రామంలోని ఇళ్లపై మొదటి విడత దాడులు జరిగిన అనంతరం, సహాయక చర్యలు చేపడుతున్న అత్యవసర బృందాలను లక్ష్యంగా చేసుకుని మరిన్ని దాడులు జరిగాయని అలస్బాహీ తెలిపారు.

ఎర్రసముద్ర తీరంలో ఉద్రిక్తతలు:

సెప్టెంబర్ నెలలో హౌతీ బలగాలు యెమెన్‌లోని ఎర్రసముద్ర తీరాన్ని, బాబ్ ఎల్-మండేబ్ జలసంధిలోని వ్యూహాత్మక దీవులను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. అదే సమయంలో దక్షిణ యెమెన్‌కు ప్రవేశ ద్వారంగా ఉన్న తైజ్ నగరాన్ని ముట్టడించాయి. ప్రతిచర్యగా సౌదీ అరేబియాలోని చమురు, సైనిక మౌలిక సదుపాయాలు మరియు ఎర్రసముద్రంలో ఓడల రాకపోకలను లక్ష్యంగా చేసుకుని హౌతీలు దాడులను తీవ్రతరం చేయడంతో ప్రాంతీయంగా ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.


అమెరికా రాజకీయాల్లో భారత సంతతి మహిళ రికార్డు

అరిజోనా సెనేట్ ప్రెసిడెంట్‌గా ప్రియా సుందరేశన్ ఎంపిక!

60 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత అరిజోనా రాష్ట్ర అసెంబ్లీ, సెనేట్, గవర్నర్ స్థానాలను కైవసం చేసుకున్న డెమొక్రాట్లు

ఎమ్ఐటీ (MIT) పట్టభద్రురాలు, యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా న్యాయశాస్త్ర ఆచార్యురాలైన 42 ఏళ్ల ప్రియా సుందరేశన్

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:



అమెరికా రాజకీయాల్లో భారత సంతతికి చెందిన 42 ఏళ్ల ప్రియా సుందరేశన్ (Priya Sundareshan) అరుదైన మైలురాయిని చేరుకున్నారు. అరిజోనా రాష్ట్ర సెనేట్ అధ్యక్షురాలిగా (Senate President) ఆమె ఘన విజయం సాధించారు. ఇటీవల ముగిసిన ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ చారిత్రక విజయం సాధించి, గత 60 ఏళ్లలో మొదటిసారిగా అరిజోనా హౌస్, సెనేట్ మరియు గవర్నర్ స్థానాలు మూడింటిపై పూర్తి ఆధిపత్యం (Trifecta) సాధించింది.

అరిజోనా సెనేట్‌లో మూడు పర్యాయాలు సభ్యురాలిగా ఉన్న ప్రియా సుందరేశన్, ఇప్పటివరకు మైనారిటీ లీడర్‌గా వ్యవహరించారు.

చారిత్రక మార్పునకు ప్రజలు ఓటేశారు:

ఎన్నికల అనంతరం ప్రియా సుందరేశన్ మాట్లాడుతూ.. "మీరు ఎక్కడ నివసించినా, ఎవరికి ఓటు వేసినా.. మేమందరం మీ శ్రేయస్సు కోసమే పనిచేస్తాం" అని పేర్కొన్నారు.

"అరిజోనా ఓటర్లు ఒక చారిత్రక మార్పుకు ద్వారాలు తెరిచారు. ఆ మార్పు ఫలాలను ప్రజలు తమ రోజువారీ జీవితాల్లో అనుభవించేలా చేయడమే మా బాధ్యత. రిపబ్లికన్లు ఇక్కడ ప్రచారం చేసిన 'మాగా' (MAGA) తీవ్రవాదాన్ని ప్రజలు పూర్తిగా తిరస్కరించారని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయి" అని ఆమె ధ్వజమెత్తారు.

ప్రియా సుందరేశన్ నేపథ్యం:

తల్లిదండ్రుల మూలాలు & విద్య: అరిజోనాలోని టక్సన్ (Tucson) నగరంలో భారతీయ-అమెరికన్ కుటుంబంలో జన్మించిన ప్రియా.. ప్రపంచ ప్రసిద్ధ 'మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ' (MIT) నుంచి 2006లో కెమికల్ ఇంజనీరింగ్‌లో బీఎస్ డిగ్రీ పూర్తి చేశారు.

న్యాయశాస్త్రం: ఆ తర్వాత 2011లో యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా నుంచి జురిస్ డాక్టర్ (JD) పట్టాతో పాటు నేచురల్ రిసోర్స్ ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ సాధించారు.

ప్రజాసేవ & పర్యావరణం: యూనివర్సిటీ ఆఫ్ అరిజోనాలో నేచురల్ రిసోర్సెస్ లా బోధించడమే కాకుండా, ఎన్విరాన్‌మెంటల్ డిఫెన్స్ ఫండ్‌లో సుస్థిర వనరుల నిర్వహణపై న్యాయవాదిగా పనిచేశారు. అరిజోనా డెమొక్రాటిక్ పార్టీలో ఓటర్ల హక్కుల పరిరక్షణ, నియోజకవర్గాల పునర్విభజన కమిటీలలో క్రియాశీలకంగా వ్యవహరించారు.

ఇంజనీరింగ్, లా మరియు పర్యావరణ ఆర్థికశాస్త్రాలలో ప్రావీణ్యం ఉన్న ప్రియా సుందరేశన్.. రాజకీయాల్లో శాస్త్రీయమైన, ప్రామాణికమైన నిర్ణయాలు తీసుకోవడానికి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు.

నేపాల్‌లో ప్రారంభమైన ఐదు రోజుల 'యమపంచక్' దీపావళి ఉత్సవాలు

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:

నేపాల్ దేశవ్యాప్తంగా ఐదు రోజుల పాటు ఎంతో వైభవంగా జరుపుకునే ప్రసిద్ధ దీపావళి పండుగ లేదా 'యమపంచక్' ఉత్సవాలు శనివారం (నవంబర్ 07) అత్యంత శ్రద్ధాభక్తులతో ప్రారంభమయ్యాయి. ఈ పండుగ తొలి రోజైన ఆశ్వయుజ త్రయోదశి (ధన త్రయోదశి) సందర్భంగా ప్రజలు 'కాగ్ తిహార్' (కాకుల పూజ) పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

హిందూ సాంప్రదాయం ప్రకారం కాకిని న్యాయానికి, మృత్యువుకు అధిపతి అయిన యమధర్మరాజు యొక్క ముఖ్య దూతగా పరిగణిస్తారు. అందువల్ల, కాగ్ తిహార్ రోజున ప్రజలు తమ ఇళ్ల వద్ద కాకులకు ప్రత్యేకంగా వండిన పాయసం (Pudding), వివిధ రకాల తీపి పదార్థాలను (Sweets) నైవేద్యంగా సమర్పించి పూజిస్తారు. ఈ సందర్భంగా కాఠ్‌మాండూ జిల్లాలోని కాగేశ్వరి మనోహర మున్సిపాలిటీలో ఉన్న ప్రముఖ 'కాగేశ్వరి మహాదేవ్' ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఐదు రోజుల 'యమపంచక్' పండుగ ప్రత్యేకతలు:

మొదటి రోజు

కాగ్ తిహార్ (Kaag Tihar)

యమధర్మరాజు దూతగా భావించే కాకులకు పూజలు చేసి, ఆహారం సమర్పించడం.

రెండో రోజు

కుకుర్ తిహార్ (Kukur Tihar)

యమధర్మరాజుకు రక్షకుడిగా భావించే విశ్వాస పాత్రమైన కుక్కలకు పూలమాలలు వేసి పూజించడం.

మూడో రోజు

లక్ష్మీ పూజ (Laxmi Puja)

ఐశ్వర్యానికి ప్రతీక అయిన లక్ష్మీదేవికి మరియు ఆమె రూపంగా భావించే గోవులకు ప్రత్యేక పూజలు.

నాలుగో రోజు

గోవర్ధన పూజ (Govardhan Puja)

ఇంద్రుడి కోపం నుంచి ప్రజలను కాపాడటానికి శ్రీకృష్ణుడు గోవర్ధన గిరిని ఎత్తిన ఘట్టాన్ని పురస్కరించుకుని పూజలు.

ఐదో రోజు


భాయ్ టీకా (Bhai Tika)

సోదర-సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా అక్కాచెల్లెళ్లు సోదరులకు తిలకం దిద్ది వారి ఆయురారోగ్యాలకై ప్రార్థించడం.

ఈ ఐదు రోజుల ఉత్సవాల సందర్భంగా నేపాల్ ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని ప్రమిదలు, రంగురంగుల దీపాలు, విద్యుత్ కాంతులతో అలంకరించి సిరిసంపదల దేవత అయిన లక్ష్మీదేవిని తమ ఇళ్లలోకి ఆహ్వానిస్తారు.

వైట్‌హౌస్‌లో ఘనంగా దీపావళి వేడుకలు

ట్రంప్‌కు 'హనుమాన్ చాలీసా' కానుకగా ఇచ్చిన విశాల్ గోండల్!





అధ్యక్షుడి ఓవల్ ఆఫీస్‌లో ప్రమిదలు వెలిగించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రముఖ భారతీయ దిగ్గజాలు

భారత్-అమెరికా దేశాల మధ్య మైత్రీ బంధం, ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు చేసినట్లు వెల్లడించిన గోండల్

మిడ్‌టర్మ్ ఎన్నికల పరాజయం నేపథ్యంలో వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా స్టీఫెన్ మిల్లర్‌కు బాధ్యతలు

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:

అమెరికా అధ్యక్ష భవనం 'వైట్‌హౌస్'లోని ఓవల్ ఆఫీస్‌లో దీపావళి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పండుగ సందర్భంగా వెలిగించిన ప్రమిదల కాంతులతో అధ్యక్షుడి అధికారిక కార్యాలయం దేదీప్యమానంగా మెరిసిపోయింది. ఈ వేడుకల్లో అమెరికాలోని ప్రముఖ భారతీయ-అమెరికన్ దిగ్గజాలు, పారిశ్రామికవేత్తలు, దౌత్యవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన హెల్త్‌టెక్ సంస్థ 'GOQii' వ్యవస్థాపకుడు, భారతీయ టెక్ ప్రెన్యూర్ విశాల్ గోండల్.. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు పవిత్ర 'హనుమాన్ చాలీసా' ప్రతిని కానుకగా బహూకరించారు. ఈ విషయాన్ని ఆయన తన సామాజిక మాధ్యమం 'ఎక్స్' (X) ద్వారా వెల్లడించారు.

భారత్-అమెరికా మైత్రి కోసం ప్రార్థనలు:

ఓవల్ ఆఫీస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి దీపావళి జరుపుకోవడాన్ని ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నట్లు విశాల్ గోండల్ పేర్కొన్నారు. ధైర్యానికి, అచంచలమైన భక్తికి ప్రతీకగా కోట్ల మంది భారతీయులు పఠించే హనుమాన్ చాలీసాను ట్రంప్‌కు అందించడం మరచిపోలేని ఘట్టమని హర్షం వ్యక్తం చేశారు.

చీకటిపై వెలుగు సాధించే విజయానికి సంకేతమైన ఈ పర్వదినాన భారత్, అమెరికాల మధ్య దౌత్య బంధం మరింత బలపడాలని, ప్రపంచానికి శాంతి, సమృద్ధి కలగాలని 'జుగ్ జుగ్ జియో' ఆకాంక్షతో ప్రార్థించినట్లు తెలిపారు. ఈ వేడుకలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మిషెలిన్-స్టార్ షెఫ్ వికాస్ ఖన్నా, కెనడా మాజీ పార్లమెంటేరియన్ రూబీ ధల్లాతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని దీపాలు వెలిగించారు.

వైట్‌హౌస్‌లో కీలక పరిపాలనా మార్పులు:

ఒకవైపు వైట్‌హౌస్‌లో దీపావళి సంబరాలు జరుగుతుండగానే, మరోవైపు రాజకీయంగా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇటీవల ముగిసిన అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికల్లో అధికార రిపబ్లికన్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగలడంతో ట్రంప్ యంత్రాంగం వేగంగా పరిపాలనా ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది.

పార్లమెంట్ దిగువ, ఎగువ సభల్లో ఆధిక్యం కోల్పోవడంతో రాబోయే రెండేళ్ల పాలనను సజావుగా నడిపించేందుకు అధ్యక్షుడు ట్రంప్ కీలక నియామకాలు చేపట్టారు.

వైట్‌హౌస్‌లో అత్యంత ముఖ్యమైన వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ పదవి నుంచి సుసీ వైల్స్‌ను తప్పించి, ఆమెను పార్టీ అంతర్గత రాజకీయ పర్యవేక్షణ విభాగాలకు బదిలీ చేశారు.

నూతన చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ట్రంప్‌కు అత్యంత విశ్వసనీయుడు, ఇమ్మిగ్రేషన్ విధానాల ముఖ్య వ్యూహకర్త అయిన స్టీఫెన్ మిల్లర్‌కు పదోన్నతి కల్పిస్తూ బాధ్యతలు అప్పగించారు.

మిడ్‌టర్మ్ ఘోర ఓటమితో రగులుతున్న రిపబ్లికన్ పార్టీ


ఊగిసలాటలో ట్రంప్ ఆధిపత్యం!

మిడ్‌టర్మ్ ఎన్నికల పరాజయాన్ని 'మహా విపత్తు' గా అభివర్ణించిన ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిసాంటిస్

రొనాల్డ్ రీగన్ నాటి ప్రామాణిక కన్సర్వేటివ్ విధానాలకు మళ్లాలా లేక ట్రంప్ 'మాగా' (MAGA) శైలిలోనే ముందడుగు వేయాలా అనేదానిపై తీవ్ర చర్చ

ప్రజామోదం పొందని అభ్యర్థులను రంగంలోకి దింపడం, సర్కారు నిర్ణయాలపై తీవ్ర వ్యతిరేకతే ఓటమికి కారణమంటూ ట్రంప్‌పై అంతర్గత విమర్శలు

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:



ఇటీవల ముగిసిన అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూడటంతో ఆ పార్టీలో తీవ్ర స్థాయిలో విభేదాలు, ఆందోళనలు రగులుతున్నాయి. దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేని విధంగా క్యాపిటల్ హిల్‌లో రిపబ్లికన్ల బలం క్షీణించడంతో, పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై నాయకుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ ఎన్నికల ఫలితాలను ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిసాంటిస్ 'మహా విపత్తు' (Extinction-level event)గా వర్ణించగా, టెక్సాస్ సెనేటర్ టెడ్ క్రూజ్ దీనిని 'వాటర్‌గేట్ నాటి తీవ్ర నిరసన'గా పేర్కొన్నారు. మాజీ ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్ దీనిని ఒక 'తీవ్రమైన ఆత్మపరిశీలన' (Reckoning)గా వ్యాఖ్యానించారు.

ట్రంప్ భవిష్యత్ పాత్రపై ప్రశ్నార్థకం:

గత పదేళ్లుగా పార్టీపై పూర్తి పట్టు సాధించిన మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వైఖరిపైనే ఇప్పుడు రిపబ్లికన్ల అంతర్గత చర్చ నడుస్తోంది. తన ప్రధాన అనుచరులను ప్రాథమిక ఎన్నికల్లో (Primaries) పోటీకి నిలిపి, ఈ ఎన్నికలను తన రెండో విడత పాలనకు ప్రజామోదంగా మలచుకోవాలని ట్రంప్ ప్రయత్నించారు. అయితే ఆయన విస్తృతంగా ప్రచారం చేసిన అభ్యర్థులలో మెజారిటీ నాయకులు ఓటమి పాలయ్యారు.

ఓటమికి బాధ్యత వహించడానికి ట్రంప్ నిరాకరిస్తూ, అభ్యర్థుల లోపాలే కారణమని వ్యాఖ్యానించడంపై పార్టీ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. రాజకీయ విశ్లేషకుడు టక్కర్ కార్ల్సన్ వంటి ప్రముఖులు స్పందిస్తూ "ఇది ట్రంప్ శకానికి ముగింపు" అని పేర్కొనగా, న్యూ హాంప్‌షైర్ మాజీ సెనేటర్ జాన్ సునును ట్రంప్ తీరును తీవ్రంగా తప్పుపట్టారు.

పార్టీలో ముదిరిన నాయకత్వ పోరు:

మిడ్‌టర్మ్ ఫలితాల అనంతరం రిపబ్లికన్ నేషనల్ కమిటీ (RNC) నేతృత్వంతో పాటు హౌస్ నాయకత్వం కోసం తీవ్ర పోటీ నెలకొంది.

హౌస్ నాయకత్వం: శ్వేతసౌధంలో ప్రతినిధుల సభ నేతృత్వం కోసం స్టీవ్ స్కాలిస్ (Steve Scalise), జిమ్ జోర్డాన్ (Jim Jordan) ల మధ్య పోటీ నెలకొననుంది.

ఓటర్ల సమీకరణం: లాటినో మరియు సబర్బన్ (పట్టణ అనుబంధ) ఓటర్లను పార్టీ వేగంగా తిరిగి ఆకట్టుకోవాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఏది ఏమైనప్పటికీ, 2028 అధ్యక్ష ఎన్నికల రేసు మళ్లీ ఊపందుకుంటున్న తరుణంలో, ట్రంప్ మార్క్ తీవ్రవాద రాజకీయాలకు స్వస్తి పలికి సాంప్రదాయ కన్సర్వేటివ్ విధానాలకు మళ్లాలా వద్దా అనే అంశంపై రిపబ్లికన్ పార్టీ పెద్ద ఎత్తున ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మిస్సైల్ పరిమితులను ఎత్తివేసిన ఇరాన్ రివాల్యూషనరీ గార్డ్స్

: మిడిల్ ఈస్ట్‌లో పెరిగిన యుద్ధ భయాలు!

ఇప్పటి వరకు ఉన్న 2,000 కిలోమీటర్ల క్షిపణి పరిధి పరిమితిని ఎత్తివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన

యెమెన్ రాజధాని సనా సమీపంలో వైమానిక దాడులు.. మృతుల సంఖ్య 25కి చేరిక

గాజా ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు.. గుడారాల్లో జీవిస్తున్న లక్షలాది మంది పాలస్తీనియన్ల అవస్థలు

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:



మిడిల్ ఈస్ట్‌లో సర్వత్రా యుద్ధ భయాలు తీవ్రమవుతున్న వేళ ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివాల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (IRGC) తమ క్షిపణి పరిధిపై ఇప్పటివరకు స్వచ్ఛందంగా విధించుకున్న 2,000 కిలోమీటర్ల పరిమితిని ఎత్తివేసినట్లు ప్రకటించింది. దీని ద్వారా మరింత సుదూర లక్ష్యాలను ఛేదించగల అణ్వాయుధ, రక్షణ క్షిపణులను రూపొందించే దిశగా ఇరాన్ అడుగులు వేస్తున్నట్లు సంకేతాలు పంపింది.

ఇటీవల ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా మొజ్తాబా ఖమేనీ మాట్లాడుతూ.. అమెరికా లేదా ఇజ్రాయెల్ నుంచి వచ్చే "ఏ రకమైన బెదిరింపులకైనా" భౌగోళిక సరిహద్దులు లేకుండా ప్రతిస్పందిస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో రివాల్యూషనరీ గార్డ్ అధికార ప్రతినిధి జనరల్ హొస్సేన్ మొహెబ్బీ టెహ్రాన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్షిపణుల పరిమితి ఆంక్షలను తొలగించామని స్పష్టం చేశారు.

మరోవైపు ఇరాన్ సైన్యం ప్రకారం.. హార్ముజ్ జలసంధికి తూర్పున ప్రయాణిస్తున్న ఒక మైన్ తాకడంతో ఓ చమురు ట్యాంకర్ త బడిందని పేర్కొంది.

యెమెన్‌లో 25 మందికి పెరిగిన మృతుల సంఖ్య:

యెమెన్ రాజధాని సనా సమీపంలోని ఆల్-షరియా గ్రామంలో జరిగిన వైమానిక దాడుల్లో మరణించిన వారి సంఖ్య 25కి పెరిగినట్లు హౌతీల ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి అనీస్ అలస్బాహీ వెల్లడించారు. మృతులలో ఎక్కువ భాగం మహిళలు, చిన్నారులే ఉన్నారని తెలిపారు. ఈ దాడులకు సౌదీ అరేబియానే కారణమని ఆరోపించగా, సౌదీ ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

గాజాలో ముంచెత్తిన వర్షాలు - పెరుగుతున్న కష్టాలు:

ఇజ్రాయెల్ సైనిక చర్యల కారణంగా నివాసాలు కోల్పోయి తాత్కాలిక గుడారాలలో (Tents) ఆశ్రయం పొందుతున్న గాజాలోని 16 లక్షల మంది పాలస్తీనియన్లకు శీతాకాల వర్షాలు సరికొత్త సవాలుగా మారాయి. శుక్రవారం, శనివారాల్లో కురిసిన వర్షాలకు నీరు గుడారాల్లోకి చేరడంతో కుటుంబాలు తీవ్ర అవస్థలు పడ్డాయి. ఐక్యరాజ్యసమితి మానవతా విభాగం నివేదిక ప్రకారం సుమారు 2,94,250 కుటుంబాలకు తక్షణ ఆశ్రయ సహాయం అవసరముండగా, ప్రస్తుతం కేవలం 18 శాతం మందికి సరిపడా సామాగ్రి మాత్రమే అందుబాటులో ఉంది.

అమెరికా రాజకీయాల్లో ప్రతిబింబిస్తున్న నిరసన:

ఇటీవల ముగిసిన అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికల ఫలితాల్లో ఇజ్రాయెల్‌కు అమెరికా అందిస్తున్న నిరంతర మద్దతుపై అమెరికన్లలో వ్యతిరేకత కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. మిచిగాన్ నుండి తొలి ముస్లిం సెనేటర్‌గా ఎన్నికైన అబ్దుల్ ఎల్-సయ్యద్ విజయం సాధించడమే కాకుండా, శ్వేతసౌధంలో ట్రంప్ యంత్రాంగం కూడా ఇజ్రాయెల్‌కు సహాయం తగ్గించడంపై అంతర్గత చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదాలు

పురాతన ఇళ్లు కూలి నలుగురు చిన్నారులు సహా ఆరుగురు మృతి!

ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఇల్లు కూలి రెండేళ్ల నుంచి 12 ఏళ్ల వయసున్న నలుగురు బాలికల దుర్మరణం

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని గిల్గిట్ జిల్లాలో మరొక ఇల్లు కూలి మహిళ, చిన్నారి మృతి; ముగ్గురికి తీవ్ర గాయాలు

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:

పాకిస్థాన్‌లోని వాయువ్య ప్రాంతంలో శనివారం (నవంబర్ 07) వేర్వేరు చోట్ల జరిగిన పురాతన నివాస గృహాల కూల్చివేత ప్రమాదాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. శిథిలావస్థకు చేరిన ఇళ్లు ఒక్కసారిగా కూలిపోవడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

రెస్క్యూ అధికారుల సమాచారం ప్రకారం.. మొదటి ప్రమాదం ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని హంగు జిల్లా దోఅబా తహసీల్ పరిధిలోని జదీద్ బండా ప్రాంతంలో చోటుచేసుకుంది. అక్కడ బాగా పాతబడిన ఒక ఇల్లు ఒక్కసారిగా కూలిపోవడంతో లోపల ఉన్న రెండేళ్ల నుంచి 12 ఏళ్ల వయసుగల నలుగురు బాలికలు శిథిలాల కింద చిక్కుకుని అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. సమాచారం అందుకున్న రెస్క్యూ బృందాలు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, బాలికల మృతదేహాలను వెలికితీసి సమీప ఆసుపత్రికి తరలించారు.

పీఓకే (POK) లో మరో ఇల్లు కూలి ఇద్దరి మృతి:

మరో ఘటన పాక్ ఆక్రమిత కాశ్మీర్ (POK) పరిధిలోని గిల్గిట్ జిల్లా బసిన్ ప్రాంతంలో ఉన్న మియాన్ కాలనీలో జరిగింది. అక్కడ కూడా ఒక పురాతన ఇల్లు కూలిపోవడంతో ఒక మహిళ, చిన్నారి ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

పాకిస్థాన్ జాతీయ రెస్క్యూ సర్వీస్ 'రెస్క్యూ 1122' సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ప్రొవిన్షియల్ హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు మహిళతో పాటు చిన్నారి మృతి చెందినట్లు ధృవీకరించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివసించడం వల్లనే ఈ ఘోర ప్రమాదాలు జరిగాయని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

న్యూజిలాండ్‌పై టీమిండియా ఘనవిజయం

డీఎల్ఎస్ పద్ధతిలో 4 పరుగుల తేడాతో గెలుపు!
వెల్లింగ్టన్ వన్డేలో ఉత్కంఠ పోరు.. ఐదు వన్డేల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలోకి భారత్
4 వికెట్లతో చెలరేగిన గుర్నూర్ బ్రార్; డారిల్ మిచెల్ (55) పోరాటం వృథా
వర్షం కారణంగా నిలిచిపోయిన మ్యాచ్.. డక్‌వర్త్ లూయిస్ లెక్కల ప్రకార విజేతగా భారత్

బలగం టీవీ, క్రీడా విభాగం:

న్యూజిలాండ్ పర్యటనలో దూకుడు ప్రదర్శిస్తున్న టీమిండియా వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. వెల్లింగ్టన్ వేదికగా శనివారం జరిగిన ఉత్కంఠభరితమైన రెండో వన్డేలో భారత్ డక్‌వర్త్ లూయిస్ (DLS) పద్ధతిలో 4 పరుగుల తేడాతో కివీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో ఐదు వన్డేల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలో నిలిచింది. తొలి టీ20 మాదిరిగానే ఈ మ్యాచ్‌కు కూడా వర్షం తీవ్ర అంతరాయం కలిగించింది.

వర్షం కారణంగా మ్యాచ్ గంట ఆలస్యంగా ప్రారంభం కావడంతో అంపైర్లు దీనిని 47 ఓవర్లకు కుదించారు. అనంతరం భారత బ్యాటింగ్ సమయంలో మళ్లీ వర్షం కురవడంతో మ్యాచ్ నిలిచిపోయింది. వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో.. ఆ సమయానికి డీఎల్ఎస్ స్కోరు కంటే భారత్ 4 పరుగులు ఆధిక్యంలో ఉండటంతో అంపైర్లు భారత్‌ను విజేతగా ప్రకటించారు.

గుర్నూర్ బ్రార్ సంచలన బౌలింగ్:

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు భారత బౌలర్ల దాటికి క్రీజులో నిలవలేకపోయింది. ఆ జట్టు 41 ఓవర్లలో 134 పరుగులకే కుప్పకూలింది. కివీస్ బ్యాటర్లలో డారిల్ మిచెల్ (104 బంతుల్లో 55 పరుగులు) అర్ధశతకంతో రాణించగా, కెప్టెన్ మిచెల్ సాంట్నర్ (31) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు.

భారత బౌలర్లలో యువ పేసర్ గుర్నూర్ బ్రార్ (4/30) అద్భుతమైన



బౌలింగ్‌తో కివీస్ పతనాన్ని శాసించాడు. అన్షూల్ కాంబోజ్ (2/25), ఆకిబ్ నబీ (2/31), అక్షర్ పటేల్ (2/28) రెండేసి వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును తక్కువ స్కోరుకే కట్టడి చేశారు.

వినూత్న రీతిలో తడబడిన భారత బ్యాటింగ్:

135 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన టీమిండియాకు ఆరంభంలోనే భారీ షాట్లు తగిలాయి. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (0) ఖాతా తెరవకుండానే వెనుదిరగగా, ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లీ (7) కూడా విఫలమయ్యాడు. ఓపెనర్ రోహిత్ శర్మ (23; 2 సిక్సర్లు) దూకుడుగా ఆడినప్పటికీ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు.

పిచ్ బౌలర్లకు పూర్తిగా అనుకూలించడంతో కివీస్ బౌలర్లు కైల్ జెమీసన్ (3/35), జాకోబ్ డఫీ (3/35) చెరో మూడు వికెట్లు తీసి భారత్‌ను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. శ్రేయస్ అయ్యర్ (30), కేఎల్ రాహుల్ (26 నాటౌట్) బాధ్యతాయుతంగా ఆడి జట్టును గెలుపు దిశగా నడిపించారు. అయితే, భారత్ 26 ఓవర్లలో 7 వికెట్లకు 113 పరుగులు చేసిన దశలో వర్షం కురవడంతో మ్యాచ్ నిలిచిపోయింది. ఆ సమయంలో భారత్ విజయానికి మరో 22 పరుగులు అవసరమవగా, చేతిలో 3 వికెట్లు మాత్రమే ఉన్నాయి. క్రీజులో టెయిలర్లు ఉండటంతో మ్యాచ్ ఉత్కంఠగా మారినప్పటికీ, డీఎల్ఎస్ నిబంధనల ప్రకారం భారత్ విజయం వరించింది.



న్యూజిలాండ్‌పై అరుదైన రికార్డులు సృష్టించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ!

కివీస్‌పై వన్డేల్లో అత్యధిక సిక్సర్ల (51) వీరుడిగా షాహిద్ అఫ్రిది రికార్డును బద్దలు కొట్టిన 'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మ
న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా రికీ పాంటింగ్ రికార్డును అధిగమించిన రన్‌మెషీన్ విరాట్ కోహ్లీ
వెల్లింగ్టన్ వన్డేలో అద్భుత ప్రదర్శనలతో సరికొత్త చరిత్ర సృష్టించిన భారత దిగ్గజాలు

బలగం టీవీ, కరీంనగర్:

న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్ వేదికగా జరిగిన రెండో వన్డేలో టీమిండియా కేవలం మైదానంలో విజయం సాధించడమే కాకుండా, వ్యక్తిగత మైలురాళ్లతోనూ చరిత్ర సృష్టించింది. భారత స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ, రన్‌మెషీన్ విరాట్ కోహ్లీ కివీస్ గడ్డపై అరుదైన రికార్డులను తమ పేరు మీదకు మార్చుకున్నారు.

షాహిద్ అఫ్రిది రికార్డు బద్దలు కొట్టిన రోహిత్:

ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌కు పూర్తిగా ప్రతికూలంగా ఉన్న పిచ్‌పై రోహిత్ శర్మ (28 బంతుల్లో 23 పరుగులు) రెండు సిక్సర్లు బాదాడు. ఈ జోడీతో అంతర్జాతీయ వన్డేల్లో న్యూజిలాండ్‌పై అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా రోహిత్ శర్మ ప్రపంచ రికార్డు సృష్టించాడు.

ఇంతకుముందు పాకిస్తాన్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిది న్యూజిలాండ్‌పై వన్డేల్లో 50 సిక్సర్లు కొట్టి టాప్‌లో ఉండగా.. రోహిత్ శర్మ తన మొత్తం సిక్సర్ల సంఖ్యను 51కి చేర్చి అఫ్రిదిని అధిగమించాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్ (45), సనత్ జయసూర్య (41) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. కాగా, ఓపెనర్‌గా రోహిత్ తన వన్డే కెరీర్‌లో మొత్తంగా 383 సిక్సర్లు బాదడం విశేషం.

పాంటింగ్ రికార్డును బ్రేక్ చేసిన విరాట్ కోహ్లీ:

మరోవైపు, కివీస్‌తో జరిగిన ఇదే మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 7 పరుగులకే వెనుదిరిగినప్పటికీ, ఒక అద్భుతమైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. వన్డే క్రికెట్‌లో న్యూజిలాండ్‌పై అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డును కోహ్లీ బ్రేక్ చేశాడు.

న్యూజిలాండ్‌పై ఇప్పటివరకు 38 వన్డే ఇన్నింగ్స్‌లాడిన విరాట్ కోహ్లీ 56.51 సగటుతో 1978 పరుగులు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. రికీ పాంటింగ్ 50 ఇన్నింగ్స్‌ల్లో 45.83 సగటుతో 1971 పరుగులతో రెండో స్థానానికి పడిపోయాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ (1750), కుమార్ సంగక్కర (1568), సనత్ జయసూర్య (1519) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.

కఠినమైన పరిస్థితుల్లోనూ భారత దిగ్గజాలు ఇలాంటి చారిత్రక రికార్డులు సాధించడం పట్ల క్రికెట్ వర్గాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

తెలుపు దుస్తులకు షమీ గుడ్‌బై

టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన భారత స్టార్ పేసర్! 64 టెస్టుల్లో 229 వికెట్లు పడగొట్టి రెడ్ బాల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మహమ్మద్ షమీ
తెలుపు జెర్సీని వీడుతున్నా జ్ఞాపకాలను కాదని సోషల్ మీడియాలో భావోద్వేగ వీడియో పోస్ట్
పరిమిత ఓవర్లు (వన్డే, టీ20), ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌లో కొనసాగుతానని స్పష్టం

బలగం టీవీ, క్రీడా విభాగం:

భారత రన్‌మెషీన్ పేస్ దళానికి వెన్నుముకగా నిలిచిన స్టార్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ (Mohammed Shami) అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలుపు దుస్తులకు (మల్టీ డే ఫార్మాట్‌కు) గుడ్‌బై చెబుతున్నట్లు ఆయన సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ వీడియో సందేశాన్ని పంచుకున్నారు.

టెస్ట్ క్రికెట్ అనేది తనకు కేవలం ఒక ఫార్మాట్ మాత్రమే కాదని, తన జీవితంలో అత్యంత అద్భుతమైన మరియు ప్రత్యేకమైన ఘట్టమని షమీ వ్యాఖ్యానించారు. భారత్ తరఫున మొదటిసారి టెస్టు జెర్సీ



ధరించిన క్షణాలను గుర్తుచేసుకుంటూ, దేశానికి ఏదైనా సాధించాలనే తపనతో మొదలైన ఈ ప్రయాణంలో ఎదురైన ప్రతి వికెట్, ప్రతి గాయం, ప్రతి రీ-ఎంట్రీ తనకు ఎన్నో పాఠాలు నేర్పిందని చెప్పారు. ఎంతో భారమైన హృదయంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపిన ఆయన, తనకు మద్దతుగా నిలిచిన బీసీసీఐ (BCCI), బెంగాల్ క్రికెట్ అసోసియేషన్, కోచ్‌లు, సహచర ఆటగాళ్లు, కుటుంబ సభ్యులు మరియు కోట్లాది మంది అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

షమీ టెస్ట్ కెరీర్ గణాంకాలు & మైలురాళ్లు:

కేటగిరీ	వివరాలు
మొత్తం టెస్టు మ్యాచ్‌లు	64
మొత్తం వికెట్లు	229
ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు (5-Wicket Hauls)	6 సార్లు
అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన	6/56

వైట్-బాల్ క్రికెట్‌లో పయనం కొనసాగింపు:

టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకున్నప్పటికీ, వన్డేలు, టీ20లు, ఐపీఎల్ (IPL) మరియు దేశవాళీ మ్యాచ్‌లలో కొనసాగుతానని 36 ఏళ్ల షమీ తేల్చిచెప్పారు. భారత జట్టు జెర్సీ ధరించి ఆడినందుకు గర్వపడే భావన తన గుండెల్లో ఎప్పటికీ సజీవంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రివర్స్ స్వింగ్ మరియు నిలకడైన వేగంతో ప్రత్యర్థి బ్యాటర్లను వణికించిన షమీ టెస్టు రిటైర్మెంట్‌పై క్రీడా లోకం నుంచి అభినందనలు, శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.



ఎఫ్-1 సిమ్ రేసింగ్ గ్లోబల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన భారతదేశం!

ముంబై వేదికగా 'కప్ ఆఫ్ నేషన్స్' గ్లోబల్ ఛాంపియన్‌షిప్‌లో పోటీ పడనున్న 18 అంతర్జాతీయ జట్లు
ఫార్ములా 1 భాగస్వామ్యంతో టోర్నీని నిర్వహిస్తున్న 'ముంబై ఫాల్కన్స్ రేసింగ్ లిమిటెడ్'
భారత్ తరపున రేసులో నిలవనున్న జాతీయ ఛాంపియన్ కార్ల్ వర్గీస్, సిద్ధార్థ్ సత్‌గారే

బలగం టీవీ, ముంబై:

ఫార్ములా 1 సిమ్యులేటర్ రేసింగ్‌లో భారత రంగానికి అరుదైన గుర్తింపు లభించింది. ముంబైలో జరగనున్న ప్రతిష్టాత్మక 'కప్ ఆఫ్ నేషన్స్' (Cup of Nations) అంతర్జాతీయ సిమ్ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ స్థాయి అత్యుత్తమ జట్లతో పోటీపడే అర్హతను భారత సిమ్యులేటర్ రేసింగ్ యూనిట్ సాధించింది.

ఫార్ములా 1 (Formula 1) భాగస్వామ్యంతో 'ముంబై ఫాల్కన్స్ రేసింగ్ లిమిటెడ్' నేతృత్వంలో నవంబర్ 7 నుండి 9 వరకు ఈ రెండు రోజుల అంతర్జాతీయ ఈవెంట్ నిర్వహిస్తున్నారు.

భారత్‌కు ప్రాతినిధ్యం వహించనున్న వర్గీస్, సిద్ధార్థ్:

మొత్తం 18 దేశాలు భాగస్వామ్యం వహిస్తున్న ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరపున కార్ల్ వర్గీస్ (Karl Verghese), సిద్ధార్థ్ సత్‌గారే (Siddharth Sathgare) బరిలోకి దిగనున్నారు. ఎఫ్-1 సిమ్ రేసింగ్ ఓపెన్ కేటగిరీ జాతీయ పోటీలలో కార్ల్ వర్గీస్ జాతీయ ఛాంపియన్‌గా నిలవడంతో ఈ అవకాశం దక్కింది.

ఆరు రేసుల పోటీల సిరీస్‌లో కార్ల్ వర్గీస్ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించి 150 పాయింట్లతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు.

పోడియం విజేతల పాయింట్ల వివరాలు:

మొదటి స్థానం (ఛాంపియన్): కార్ల్ వర్గీస్ (ముంబై) – 150 పాయింట్లు
రెండో స్థానం: సిద్ధార్థ్ సత్‌గారే (ముంబై) – 96 పాయింట్లు
మూడో స్థానం: అమిత్ కుట్టి (చెన్నై) – 91 పాయింట్లు

ఆరు రేసులలోనూ వరుస విజయాలు సాధించి అజేయంగా నిలిచిన కార్ల్ వర్గీస్‌తో పాటు సిద్ధార్థ్ సత్‌గారేలు గ్లోబల్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌ను విజేతగా నిలిపేందుకు శ్రమిస్తున్నారు.

నేడు భారత్ vs పాకిస్థాన్ 'హైవోల్టేజ్' మ్యాచ్:

U-19 ఆసియా కప్‌లో దాయాదుల సమరం! ఒమన్ వేదికగా జరగనున్న గ్రూప్-ఎ లీగ్ పోరు; గెలిచిన జట్టుకు సెమీఫైనల్ బెర్త్ ఖాయం
వీరేంద్ర సెహ్వాగ్ తనయుడు ఆర్యావీర్, రాహుల్ ద్రవిడ్ తనయుడు అన్వయ్‌లతో బరిలోకి దిగుతున్న భారత జట్టు
నేపాల్‌పై 10 వికెట్ల తేడాతో విజయం సాధించి పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్న టీమిండియా

బలగం టీవీ, క్రీడా విభాగం:

క్రికెట్ ప్రపంచం ఎంతగానో ఎదురుచూసే దాయాదుల సమరానికి వేళయింది. ఒమన్ వేదికగా జరుగుతున్న అండర్-19 వన్డే ఆసియా కప్ టోర్నమెంట్‌లో భాగంగా ఆదివారం (నవంబర్ 08) భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. గ్రూప్-ఎ లో జరుగుతున్న ఈ లీగ్ మ్యాచ్‌లో గెలిచిన జట్టు సెమీఫైనల్‌కు అర్హత సాధించడమే కాకుండా, పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకునే అవకాశం ఉంది.

తొలి మ్యాచ్‌లో భారత్ 10 వికెట్ల తేడాతో నేపాల్‌పై ఘనవిజయం సాధించగా, పాకిస్థాన్ 9 వికెట్ల తేడాతో యుఏఈని ఓడించింది. ఇరు జట్లు లీగ్ దశను విజయంతో ప్రారంభించడంతో ఈ ఉత్కంఠ పోరు మరింత ఆసక్తికరంగా మారింది.

సంచలనంగా మారిన ఆర్యావీర్ సెహ్వాగ్:

నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో 128 పరుగుల లక్ష్యాన్ని భారత ఓపెనర్లు కేవలం 19.1 ఓవర్లలోనే పూర్తి చేశారు. ఈ మ్యాచ్‌లో భారత దిగ్గజ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తనయుడు ఆర్యావీర్ సెహ్వాగ్ (52 బంతుల్లో 70 నాటౌట్; 7 ఫోర్లు, 4 సిక్సర్లు) తన తండ్రి శైలిలోనే బౌండరీలతో విరుచుకుపడి ఆకట్టుకున్నాడు. కెప్టెన్ లక్ష్మణ్ రాయ్‌చందానీ (53 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.

ఈ జట్టులో మరో భారత దిగ్గజ క్రికెటర్ రాహుల్ ద్రవిడ్ కుమారుడు



అన్వయ్ ద్రవిడ్ కూడా వికెట్ కీపర్‌గా జట్టులో కొనసాగుతున్నాడు.

పాకిస్థాన్‌తో సవాలు:

ఫర్హాన్ యూసుఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ జట్టు కూడా గట్టి పోటీనిస్తోంది. తొలి మ్యాచ్‌లో పాక్ ఓపెనర్ ఉస్మాన్ ఖాన్ (139 నాటౌట్) సెంచరీతో చెలరేగాడు. గత ఎడిషన్‌లో దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ 191 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించగా, ఈసారి దానికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత యువ జట్టు పట్టుదలతో ఉంది.

భారత పేసర్లు ఇషాన్ సూద్ (3/18), మోహిత్ ఉల్వాతో పాటు స్పిన్నర్లు యష్‌వీర్ గౌడ్, అర్జున్ రాజ్‌పుత్‌లు పాక్ ఇన్నింగ్స్‌ను అడ్డుకొవడంలో కీలకం కానున్నారు.

జట్ల వివరాలు:

భారత్ (U-19): లక్ష్మణ్ రాయ్‌చందానీ (కెప్టెన్), ఆర్యావీర్ సెహ్వాగ్, వి.కె. వినీత్, యశ్‌వర్ధన్ సింగ్ చౌహాన్, కుషాగ్రా ఓజా, అర్జున్ రాజ్‌పుత్, మణాల్ చౌహాన్, అన్వయ్ ద్రవిడ్ (వికెట్ కీపర్), రజత్ బాగేల్, వి. యష్‌వీర్, ఆర్యన్ సావ్‌సానీ, మోహిత్ ఉల్వా, కావ్య పటేల్, షావిన్ వినోద్, ఇషాన్ సూద్.

మ్యాచ్ ప్రారంభం: ఉదయం 10:00 గంటలకు (భారత కాలమానం ప్రకారం).

డిఫెండింగ్ ఛాంపియన్ ఈస్ట్ బెంగాల్‌ను చిత్తు చేసిన చెన్నైయిన్ ఎఫ్‌సీ!

8 గోల్స్ నమోదైన హోరాహోరీ పోరులో 5-3 తేడాతో విజయం సాధించిన చెన్నైయిన్ ఎఫ్‌సీ
చెన్నైయిన్

బలగం టీవీ, క్రీడా విభాగం:

ఇండియన్ సూపర్ లీగ్ (ISL) 2026 సీజన్‌లో చెన్నైయిన్ ఎఫ్‌సీ తమ సత్ప్రాతాపాన్ని చాటుకుంది. శనివారం ఇక్కడి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన లీగ్ ప్రారంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఈస్ట్ బెంగాల్ ఎఫ్‌సీపై 5-3 తేడాతో ఘన విజయం సాధించింది. మొత్తం 8 గోల్స్ నమోదైన ఈ రోమాంచక మ్యాచ్‌లో చెన్నైయిన్ ఎఫ్‌సీ ఆటగాళ్లు ఆరంభం నుంచే పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు.

చెన్నైయిన్ జట్టు తరఫున బ్రిసన్ ఫెర్నాండెజ్ (4వ, 18వ నిమిషాల్లో), ఇర్ఫాన్ యాద్వాడ్ (59వ, 67వ నిమిషాల్లో) చెరో రెండు గోల్స్‌తో విజయంలో కీలక పాత్ర పోషించగా, రమోన్ టాన్కే (41వ నిమిషంలో - పెనాల్టీ) ఒక గోల్ సాధించాడు. మరోవైపు ఈస్ట్ బెంగాల్ జట్టులో అకే లోబా (29వ నిమిషం), డాని రామిరెజ్ (47వ నిమిషం - పెనాల్టీ), డేవిడ్ లాల్హాన్సంగా (ఇంజురీ టైమ్) ఓటమి భారంలో గోల్స్ చేశారు.

మ్యాచ్ సాగిన తీరు:

తొలి అర్ధభాగం జోరు: మ్యాచ్ ప్రారంభమైన 4వ నిమిషంలోనే ఇర్ఫాన్ యాద్వాడ్ ఇచ్చిన అద్భుతమైన పాస్‌ను బ్రిసన్ ఫెర్నాండెజ్ గోల్‌గా మలిచి చెన్నైయిన్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. అదే ఉత్సాహంతో 18వ నిమిషంలో బ్రిసన్ రెండో గోల్ చేసి ప్రత్యర్థి గోల్‌కీపర్ ప్రభ్‌సుఖాన్ గిల్‌ను దాటుకుంటూ స్కోరును 2-0కి పెంచాడు. 29వ నిమిషంలో ఈస్ట్ బెంగాల్ ఆటగాడు అకే లోబా గోల్ చేయడంతో తేడా తగ్గినా, 41వ నిమిషంలో వచ్చిన పెనాల్టీని టాన్కే గోల్‌గా మలచడంతో చెన్నైయిన్ 3-1 ఆధిక్యంతో విరామానికి వెళ్లింది.

రెండో అర్ధభాగం విధ్వంసం: రెండో అర్ధభాగం ప్రారంభంలోనే (47వ నిమిషంలో) ఈస్ట్ బెంగాల్‌కు లభించిన పెనాల్టీని డాని రామిరెజ్ గోల్‌గా మార్చి మ్యాచ్‌లోకి పునరాగమనం చేసేందుకు ప్రయత్నించాడు. అయితే, 59వ నిమిషంలో ఇర్ఫాన్ యాద్వాడ్ గోల్ సాధించి చెన్నైయిన్ ఆధిక్యాన్ని 4-2కు పెంచాడు. ఆ తర్వాత 67వ నిమిషంలో రమోన్ టాన్కే అందించిన పాస్‌తో యాద్వాడ్ తన రెండో గోల్ పూర్తి చేయడంతో చెన్నైయిన్ 5-2తో తిరుగులేని స్థానంలో నిలిచింది.

ఈస్ట్ బెంగాల్ ఆటగాడు డేవిడ్ లాల్హాన్సంగా ఇంజురీ టైమ్‌లో ఒక ఓదార్పు గోల్ చేసినప్పటికీ, అప్పటికే చెన్నైయిన్ ఎఫ్‌సీ 5-3తో తమ తొలి 3 పాయింట్లను ఖాతాలో వేసుకుంది. ఈ సీజన్‌లో ఈస్ట్ బెంగాల్ జట్టుకు ఇదే తొలి లీగ్ ఓటమి కావడం గమనార్హం.

భారత హాకీ దిగ్గజ కోచ్ గుర్దియాల్ సింగ్ భాంగు కన్నుమూత

బలగం టీవీ, క్రీడా విభాగం:

భారత మహిళల హాకీ రంగాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్లి, 2002 మాంచెస్టర్ కామన్వెల్త్ గేమ్స్‌లో చారిత్రక స్వర్ణ పతకాన్ని అందించిపెట్టిన దిగ్గజ చీఫ్ కోచ్ గుర్దియాల్ సింగ్ భాంగు (Gurdial Singh Bhangu) శనివారం కెనడాలోని సరీలో కన్నుమూశారు. ఆయన వయస్సు 86 సంవత్సరాలు. ఆయన మృతి పట్ల హాకీ ఇండియా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ భాంగు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపింది.

'చక్ దే ఇండియా'కు అసలు సిసలు ప్రేరణ:

భారత క్రీడా చరిత్రలోనే చిరస్మరణీయమైన విజయాలలో 2002 కామన్వెల్త్ గేమ్స్ మహిళల హాకీ ఫైనల్ ఒకటి. ఇంగ్లాండ్‌తో జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో భారత్ 3-2 తేడాతో విజయం సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. 2007లో బాలీవుడ్ సూపర్‌స్టార్ షారూఖ్ ఖాన్ కథానాయకుడిగా వచ్చిన ప్రముఖ హిందీ చిత్రం 'చక్ దే! ఇండియా' (Chak De! India) కథాంశానికి ఈ విజయమే ప్రధాన ప్రేరణగా నిలిచింది.

ఈ విజయంలో సురాజ్ లతా దేవి సారథ్యంలోని భారత జట్టును వ్యూహాత్మకంగా నడిపిన భాంగు పాత్ర అనితరసాధ్యమైనది. ఎక్స్‌ట్రా టైమ్‌లో మమతా ఖరాబ్ కొట్టిన గోల్‌తో భారత్ చారిత్రక విజయాన్ని అందుకోవడంలో భాంగు ఇచ్చిన వ్యూహాత్మక సూచనలే కీలక పాత్ర పోషించాయి.



గుర్దియాల్ సింగ్ భాంగు ప్రస్థానం & మైలురాళ్లు:

పాకిస్థాన్‌లోని లైల్‌పూర్ (ఫైసలాబాద్)లో జన్మించి, అంబాలాలో పెరిగారు.

శిక్షణ

పాటియాలాలోని ఎన్ఐఎస్ (NIS)లో హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్, ఒలింపియన్ బల్‌కిషన్ సింగ్‌ల వద్ద శిక్షణ పొందారు.

1972 - 1976

నైజీరియా మహిళల హాకీ జట్టు చీఫ్ కోచ్‌గా వ్యవహరించి, 1976 ప్రపంచకప్‌కు అర్హత సాధించేలా చేశారు.

1998

భారత మహిళల జట్టు చీఫ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించి బ్యాంకాక్ ఆసియా గేమ్స్‌లో రజత పతకం అందించారు.

2000

హాకీ కోచింగ్‌లో భారతదేశ అత్యున్నత 'ద్రోణాచార్య అవార్డు' సాధించిన తొలి హాకీ కోచ్‌గా నిలిచారు.

2002

మాంచెస్టర్ కామన్వెల్త్ గేమ్స్‌లో పసిడి పతకం సాధించి చరిత్ర సృష్టించారు.

భారత మహిళల హాకీని ప్రపంచ స్థాయికి చేర్చి, భవిష్యత్ తరాల క్రీడాకారులకు నిరంతరం స్ఫూర్తినిచ్చేలా నిలిచిన భాంగు సేవలను